# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




నేషనల్ హైవేస్ కు సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి


సంపుటి:13 | సంచిక:153 | శనివారం | అక్టోబర్ 19, 2024 | ఎడిటర్:రామోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana




## వైసీపీ నేతలు చేసిన తప్పులు మీరూ చేయొద్దు

## టీడీపీ అధికారం కోసం కాదు..

# రాష్ట్రం, దేశం కోసం పని చేసింది

-ఐదేళ్లలో గత పాలకులు అన్ని వ్యవస్థలను నాశనం చేశారు
-దోచుకున్న సొమ్మును బస్తాల కొద్దీ ఖర్చు చేసినా గెలవలేకపోయారు
-చరిత్రలో లేని విధంగా కక్ష సాధింపులకు పాల్పడ్డారు
-మనం క్రమ శిక్షణగా ఉందాం...ప్రజల నమ్మకాన్ని నిలబెడదాం
-రోడ్లపై వాళ్లు గోతులు పెట్టెళ్లారు... మనం పూడ్చుతున్నాం
-మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు గురించి ధైర్యంగా చెప్పండి
-ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు...
-ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యం
-కార్యకర్తలకు అండగా ఉండాలి...న్యాయం చేయాలి
-ఇసుక, లిక్కర్ లో ఎవరూ జోక్యం చేసుకోవద్దు...
-పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతల సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :-
'టీడీపీ ఏనాడూ పదవుల కోసం పని చేయలేదు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. అత్యంత శక్తివంతమైన పార్టీగా ఆవిర్భవించింది. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు టీడీపీ కీలక పాత్ర పోషించింది' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇంఛార్జులు, ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై నేతలకు దిశనిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మట్లాడుతూ...''125 రోజుల పాలనలో మనం చేసిన మంచి పనులు సమీక్షించుకుని ముందుకెళ్లాలి. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఎన్డీయే అధికారంలో ఉంది. మొన్నటి ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేశాయి. పార్టీని సమన్వయం చేసుకోవడంతో పాటు మద్ధతు ఇచ్చిన ప్రజల ఆశలు నెరవేర్చాలి. గత ఐదేళ్లు కార్యకర్తలు అన్ని విధాలా నష్టపోయి, త్యాగాలు చేసి కష్టపడ్డారు. కార్యకర్తలు, నేతలు గత ఐదేళ్లలో పడ్డ ఇబ్బందులు ఎప్పుడూ చూడలేదు.

మిగతా 2లో

# రాష్ట్ర వ్యాప్తంగా దోచుకో.. పంచుకో.. తినుకో.. మాఫియా



-కూటమి నేతలు ఇసుక, మద్యాన్ని దోచుకుంటున్నారు
-కప్పం కట్టనిదే పనులు జరగడం లేదు
-చంద్రబాబు అబద్దాలకు రెక్కలు కట్టాడు
-ఎన్నికలప్పుడు ప్రజల ఆశలతో చెలగాటమాడుతూ తప్పుడు ప్రచారాలు
-రూ. 10 వేలు జీతమని చెప్పి వాలంటీర్లను మోసం చేశాడు
-ఎన్నికల్లో ఇష్టారీతిన అమలుకాని హామీలు ఇచ్చారు
-బాబు వస్తే లిక్కర్ క్వాలిటీ పెంచి ఇస్తామని ప్రచారం చేశారు
-మద్యాన్ని కూడా చంద్రబాబు మాఫియాలా మార్చారు
-స్కిల్ స్కామ్‌లో ఈడీ ప్రెస్‌నోట్ రిలీజ్ చేసింది.. చంద్రబాబుకు క్లీన్ చిట్ అని ఎక్కడైనా ఉందా?
-మీడియా సమావేశంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి, తాడేపల్లి:
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా దోచుకో పంచుకో తినుకో మాఫియా నడుస్తోందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం బడ్జెట్ కూడా ప్రవేశపెట్టలేకపోయిందని, ఓటాన్ అకౌంట్‌తో ఇన్నాళ్లు నడిచే ప్రభుత్వం ఎక్కడా లేదని విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి అయిదు నెలలు గడుస్తున్నా సూపర్ 6 లేదు, సూపర్ 7 లేదని దుయ్యబట్టారు. ఐదు నెలల కూటమి పాలనలో ఇసుక, మద్యం మాఫియాను వివరిస్తూ వైయస్ జగన్..స్కిల్ స్కామ్‌లో ఈడీ ప్రెసనోట్‌ను వక్రీకరించిన తీరును మీడియా సమావేశంలో ఎండగట్టారు. తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు కావొస్తుంది ..చంద్రబాబు పాలన గమని స్తే కనిపిచ్చేది ఏమిటంటే..ఎక్కడా కూడా మచ్చు కైనా కూడా ఈ ప్రభుత్వ హయాంలో ..మా ప్రభుత్వ హయాంలో మాదిరిగా డీబీటీ కనిపించదు. చంద్రబాబు హయాంలో కనిపించేది ఏంటంటే డీపీటీ.. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఈ పాలన మాత్రమే ఈ ఐదు నెలలుగా కనిపిస్తోంది.
ఎక్కడా కూడా సూపర్ సిక్స్ లేదు..సూపన్ సెవెన్ లేదు. ప్రజలు నిలదీస్తారేమో అని భయపడి..కనీసం బడ్జెట్ కూడా పెట్టలేని అసమర్ధ ప్రభుత్వం ఇదే. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో నడుపుతున్న ప్రభుత్వం దేశంలో ఏది ఉండదేమో? ఇక్కడ మాత్రమే అలా జరుగుతుంది.ఈరోజు రాష్ట్రంలో దారు ణంగా డీపీటీ పాలన సాగుతుందంటే.. ఎక్కడ చూసినా ఇసుక దగ్గర నుంచి మొదలు మద్యం వరకు, పేకటా క్లబ్‌లు విచ్చలవిడిగా కనిపిస్తున్నాయి. ఏ నియోజకవర్గం తీసుకు న్నా కూడా ఎవరు మైనింగ్ యాక్టివిటి చేయాల నుకున్నా..ఎవరైనా పరిశ్రమ పెట్టాలనుకుంటే కప్పం కట్టాల్సిందే. ఎమ్మెల్యేకు ఇంత, ముఖ్యమంత్రికి ఇంత.. రాష్ట్రవ్యాప్తంగా దోచుకో.. పంచుకో..తినుకో పాలన సాగుతోంది.ఎన్నికలప్పుడు వీళ్లు ఏం చెప్పారు. ఒక అబద్ధానికి రెక్కలు కడుతారు. ప్రజల ఆశలతో చెలగాటమాడుతారు. వాళ్లకు ఉన్న మీడియా సామ్రాజ్యంతో కలిసి గోబెల్స్ ప్రచారంలో భాగమవుతారు. ఏ స్థాయిలో అబద్ధాలు ఆడుతారంటే..వీళ్లు, వీళ్లకు సంబంధించిన ఎమ్మెల్యేల, కార్యకర్తలు అబద్ధాలను వాడుకుంటారంటే..ఇంటింటికి వెళ్లి వలంటీర్లకు రూ.10 వేలు జీతం అంటూ మోసం చేశారు. ప్రచారంలో భాగంగా చిన్నపిల్లలు కనిపిస్తే నీకు రూ.15 వేలు, అమ్మలు కనిపిస్తే నీకు రూ.18 వేలు అంటారు. పెద్దమ్మలు కనిపిస్తే నీకు రూ.45 వేలు ఇస్తాం.. సంతోషమా? అంటారు. ఉద్యోగం కోసం వెతుక్కుంటూ పిల్లాడు కనిపిస్తే నీకు రూ. 36 వేలు సంతోషమా అంటారు. రైతు కనిపిస్తే నీకు 20 వేలు అని ఊదరగొట్టారు. ప్రజల ఆశలతో చెలగాటమాడి అధికారంలోకి వచ్చారు.రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉందని అధికారంలోకి వచ్చిన తరువాత బీద అరుపులు మొదలుపెట్టారు. మరో వైపు ఎవరైనా ప్రశ్నిస్తారేమో అని భయభ్రాంతులకు గురి చేయడం,

మిగతా 2లో

## మరోసారి రష్యాలో పర్యటించనున్న ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ప్రధాని మోడీ మరోసారి రష్యాలో పర్యటించనున్నారు. అక్టోబర్ 22-23 తేదీలలో కజాన్‌లో నిర్వహించే 16వ బ్రిక్స్ సమ్మిట్‌కి ఆహ్వానిస్తూ గత నెల రష్యా అధ్యక్షుడు పుతిన్ నుండి లేఖ వచ్చినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) శుక్రవారం పేర్కొంది. ప్రపంచ అభివృద్ధి, భద్రత కోసం బహుపాక్షికతను బలోపేతం చేయడం లక్ష్యంతో జరిగే ఈ సమ్మిట్ కీలకమైన ప్రపంచ సమస్యలను చర్చించడానికి దేశాధినేతలకు ఓ ముఖ్యమైన వేదిక కానుందని ఎంఇఎ ఓ ప్రకటనలో పేర్కొంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడానికి, భవిష్యత్ సహకారం కోసం అనువైన ప్రాంతాలను గుర్తించడానికి సదస్సు విలువైన అవకాశాన్ని అందిస్తుందని తెలిపింది.22వ భారత్ -రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఈ ఏడాది జులైలో ప్రధాని మోడీ రష్యాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు.



## తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రూ. 100 కోట్ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, దాన కిశోర్, తదితరులు ఉన్నారు.ప్రపంచంతో పోటీ పడే విధంగా యువతకు అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరి కంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.స్కిల్ యూనివర్శిటీ లక్షలాది మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడంతో పాటు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లను కూడా అందిస్తుంది. శిక్షణతోపాటు ఉద్యోగాలు కల్పించేందుకు ఇప్పటికే చాలా కంపెనీలు ముందుకు వచ్చాయి. యూనివర్శిటీలో ప్రవేశం పొందడం వల్ల యువతకు ఉద్యోగానికి హామీ ఉంటుంది.కాగా, బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీ<రింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు కూడా స్వీకరిస్తున్నారు.



## న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం..

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం :
ఎన్నికల ముందు న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. జిల్లా కోర్టు నూతన భవన సముదాయంలో నిర్వహించిన విశాఖపట్నం బార్ అసోసియేషన్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...''తెలుగుదేశం పార్టీలోని నాయకులందరూ చట్టాన్ని గౌరవిస్తారు.. ఇక్కడ రాజకీయాలు మాట్లాడటం లేదు. యువగళం పేరుతో 222 రోజుల పాటు 3,132 కి.మీల పాదయాత్ర చేశా. ప్రతిరోజూ ఎంతో మందిని కలిసి వారి సమస్యలు తెలుసుకున్నా.

మిగతా 2లో



## చంద్రబాబును కలిసిన ఆమ్రపాలి, మరో ముగ్గురు ఐఏఎస్‌లు!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :-
సీఎం చంద్రబాబును తెలంగాణ నుంచి బదిలీపై వచ్చిన నలుగురు ఐఏఎస్ అధికారులు కలిశారు.ఉండవల్లిలోని సీఎం ఇంటికి వెళ్లిన ఐఏఎస్‌లు రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి,వాకాటి కరుణ,వాణి ప్రసాద్ ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఆ తర్వాత టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు.శుక్రవారం టీడీఎ ల్పీ సమావేశం జరుగుతున్న సందర్భంగా తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ఏపీ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు డీవోపీటీ ఆదేశాలకు స్వరాష్ట్రానికి వెళ్లిన విషయం తెలిసిందే.



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడు ?

-తెలంగాణలో వారంలోనే ప్రారంభించారు
-ఆరు పథకాల్లో నాలుగు మహిళలకే
-ఏటా ₹300 కోట్ల ఖర్చుకు భయపడుతున్నారా
-ఉచిత గ్యాస్ సిలిండర్లు ఎప్పుడిస్తారు
తెనాలి పల్లెవెలుగు బస్సులో పీసీసీ చీఫ్ షర్మిల జర్నీ
పోస్టు కార్డు ద్వారా సీఎం చంద్రబాబుకు పలు ప్రశ్నలు
మహిళల భద్రతకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- ప్రభుత్వాన్ని వినూత్నంగా ప్రశ్నించిన షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
అధికారంలో వచ్చి నాలుగు నెలలు అయింది, అయినా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై సీఎం చంద్రబాబు ఇంత వరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని పీసీసీ చీఫ్ షర్మిల ప్రశించారు. ఉచిత ప్రయాణం అమలు చేయాలని చంద్రబాబుకు పోస్ట్ కార్డు రాశారు. శుక్రవారం విజయవాడ బస్టాండ్ నుంచి తెనాలికి వెళ్లే పల్లెవెలుగు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉచిత ప్రయాణం ఇంకెప్పుడు అని మహిళలు అడుగుతున్నారని నిలదీశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వారంలోనే మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేశారని, ఈ పథకాన్ని అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు. ఆర్టీసీ కి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని పట్టిం చుకోవటం లేదా? అన్నారు. రాష్ట్రంలో రోజూ 20 లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని, రోజూ మహిళల ద్వారా ₹7 కోట్ల చొప్పున.. నెలకు ₹300 కోట్లు ఆదాయం ఆర్టీసీకి వస్తోందన్నారు.మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తే.. ఈ ₹300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వాల్సి వస్తుందని భయపడుతున్నారా? అని సీఎం చంద్రబాబును షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో మహిళలకు హామీ ఇచ్చారు, ఓట్లు తీసుకున్నారు, ఇప్పుడు మహిళల కోసం ₹300 కోట్లు ఖర్చు చేయలేరా ? అన్నారు. మీ సూపర్ సిక్స్ హామీల్లో 4 పథకాలు మహిళలవేనని, ఇందులో ఉచిత ప్రయాణం ఒక్కటే తక్కువ ఖర్చు, ఇలాంటి తక్కువ ఖర్చు పథకాన్ని అమలు చేయడానికి ధైర్యం రావడం లేదన్నారు. మీకు ఇష్టం వచ్చినప్పుడు అమలు చేస్తారా ? ఇదే అమలు చేయనప్పుడు ఇక పెద్ద పథకాల సంగతి ఏంటి? మరో ఐదేళ్లు ఇలానే కాలయాపన చేస్తారా ? ఎప్పుడు అమలు చేస్తారని ప్రజలు అడుగుతున్నారని షర్మిల ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు భద్రత ఉంటుందని, అందుకే ఎంతో మంది మహిళలు బస్సులను ఆశ్రయిస్తారని, ఇది చాలా మంచి పథకమని షర్మిల అన్నారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడు ?

మొదటిపేజీ తరువాయి

వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబును డిమాండు చేశారు. మహిళల కోసం పెట్టిన పథకాలను తక్షణమే అమలు చేయాలని, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని డిమాండు చేశారు. ఇప్పటికే మార్కెట్లో అన్ని సరుకుల ధరలు పెరిగాయని, మహిళల మీద భారం పడుతుందని, ఈ స్థితిలో మహిళలకు భరోసా కావాలన్నారు. మహిళలకు భద్రత విషయంలో ముందడుగు పడాలని, రాష్ట్రంలో నెల రోజుల్లో హత్యాచారాల మీద రిపోర్ట్ తీశామని, అన్ని పత్రికల నుంచి ఆర్టికల్స్ సేకరించామన్నారు. ఇక మద్యం ధరలు తగ్గించారు.. ₹99 కే మద్యం ఇస్తే.. మహిళల మీద హత్యాచారాలు పెరుగుతాయన్నారు.

## న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం..

మొదటిపేజీ తరువాయి

అందులో భాగంగానే న్యాయవాదులు పడుతున్న ఇబ్బందులు, కష్టాల గురించి తెలుసుకున్నా. నాపైన కూడా బాధ్యత పెరిగింది. న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం.న్యాయవాదులకు హెల్త్ కార్డులు మంజూరు విషయంలో.. ఆరోగ్య శ్రీయే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకంతో అనుసంధానం చేసి మెరుగైన స్కీమ్ తీసుకురావాలనేది మా లక్ష్యం. కొంచెం సమయం ఇవ్వండి. సంక్షేమ పథకాలకు సంబంధించి వయస్సు పరిమితిని సడలించాలని కోరారు. దీనిపై కూడా చర్యలు తీసుకుంటాం. పెండింగ్ లో ఉన్న కోర్టు భవనాల పనులు పూర్తిచేస్తాం.ఇళ్ల నిర్మాణం, ఇంటి పట్టాలు అందిస్తాం. న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ రోజు నా ప్రత్యర్థి లాయర్ నన్ను ఏమైనా ప్రశ్నించే స్వేచ్ఛ ఉంది. కానీ గతంలో అలాంటి స్వేచ్ఛ ఉండేది కాదు. కోర్టులో వాదించి బయటకు వస్తే లాయర్లపై దాడిచేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. మీరందరూ మర్చిపోయారు. కార్యకర్తలను కాపాడేందుకు మాచర్లకు వెళ్లిన మా లాయర్ పారా కిషోర్ పై తీవ్రంగా దాడికి తెగబడ్డారు. వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దుపై పరిశీలన చేస్తాం.” అని తెలిపారు.‘‘విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై అందరూ అడిగారు. ముఖ్యమంత్రి గారితో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై న్యాయవాదులు పెద్ద ఎత్తున పోరాడారు. ఆ చట్టం అమలై ఉంటే మన భూములు మన చేతుల్లో ఉండేవి కావు. గత పాలకులు ఎప్పుడూ ఈ విధంగా కూర్చొని మాట్లాడలేదు. పరదాలు కట్టుకుని తిరిగే ప్రభుత్వం కాదు మాది. చేయగలిగినది తప్పకుండా చేస్తాం.” అని బరోసా ఇచ్చారు.‘‘విశాఖలో ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది. రాజకీయంగా, కొన్ని కారణాల వల్ల నేను మంగళగిరిని ఎంచుకున్నా. విశా ఖను అభివృద్ధి చేసేందుకు మెరుగైన అవకా శాలు ఉన్నాయి. మొదటి వంద రోజుల్లో ఒక్క ఐటీ కంపెనీ అయినా ఇక్కడకు తీసుకువస్తానని హామీ ఇచ్చా. 120 రోజులు పట్టింది. టీసీఎస్ ను గర్వంగా తీసుకువచ్చాం. ఇది ప్రారంభం మాత్రమే... సీఎం చంద్రబాబుకి విశాఖపై ఎనలేని ప్రేమ ఉంది. ఇక్కడ అనేక పరిశ్రమలు తీసుకువస్తాం. ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ వస్తాయి. సెజ్ ను కూడా తీసుకువస్తాం. 2019లో ఆర్థికంగా అభివృద్ధి చెందిన పట్టణాల్లో విశాఖ 9వ స్థానంలో ఉంటే గత పాలనలో 10వ స్థానానికి పడిపోయింది. ఎకనామిక్ యాక్టివిటీ ఆగిపోయింది. దీనిని పునరుద్ధరిస్తాం. పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువస్తాం. ఎయిర్ పోర్ట్, మెట్రో ప్రాజెక్టు, స్పెషల్ ఎకనమిక్ జోన్లు తీసుకువస్తాం. గతంలోనే విశాఖలో మాకు 4 స్థానాలు కట్టబెట్టారు. అలాంటి విశాఖను మేం మర్చిపోం.” అతి అన్నారు.కుప్పం కంటే మంగళగిరిలో నాకు ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని నేను బాబుగారితో ఛాలెంజ్ చేశా. ఫలితాల రోజు మంచి మెజార్టీ ఇచ్చారని ఆనందపడ్డా. కానీ విశాఖ ప్రజల వల్ల ఆ ఆనందం ఎక్కువ సేపు లేదు.

రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన నియోజకవర్గాలు గాజువాక, భీమిలి తర్వాత మూడో స్థానంలో మంగళగిరి నిలిచింది. విశాఖ ప్రజలు ఆశీర్వదించారు, దీవించారు. విశాఖను అభివృద్ధి చేస్తాం. అందులో భాగంగానే తొలి అడుగు టీసీఎస్. కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై వివరాలు తీసుకుని ముందుకువెళ్తాం.ఈ రోజు రాష్ట్రం మైనస్ నుంచి మొదలైంది. 2014లో జీరోలో ఉంటే 2024లో మైనస్ లో ఉన్నాం. కేంద్రం సహకారం వల్లే ప్రభుత్వం నడిపించుకోగలుగుతున్నాం. లేకపోతే పరిస్థితి దారుణంగా ఉండేది. ఫీజు రీయింబర్స్ మెంట్ కు 2,500 కోట్లు బకాయిలు పెట్టారు. చిక్కీ, గుడ్లకు రూ.250 కోట్లు బకాయిలు పెట్టారు.

ఆరోగ్యశ్రీకి రూ.2వేల కోట్లు బకాయిలు పెట్టారు. వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళన చేయా ల్సిన అవసరం ఉంది. ఎంపీ ముతుకుమిల్లి శ్రీ భరత్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో న్యాయ వాదులకు ఇచ్చిన హామీలు నెరవే రుస్తాం. జిల్లా కోర్టులో అటెండర్లకు జీతాలు సక్ర మంగా అందడం లేదని చెబుతున్నారు. త్వర లోనే సమస్యలను పరిష్కరిస్తాం. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీకి కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే టీసీఎస్ ద్వారా 10వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. యువతకు నిరుద్యోగ భృతి కింద ఇచ్చే రూ.3వేలు లాయర్లకు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం.విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సత్యనారాయణ మాట్లాడు తూ.. విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరారు.

# టీడీపీ అధికారం కోసం కాదు...రాష్ట్రం, దేశం కోసం పని చేసింది

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఏ విభాగంలోనూ ఆడిట్ చేయ లేదు. కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారు. ఇప్పుడు నిధులు అడుగుతుంటే గతంలో ఇచ్చిన నిధులకు యూసీలు అడుతున్నారు. పంచాయతీలకు ఇవ్వాల్సిన రూ.990 కోట్లు మళ్లించారు...దీంతో రూ.12 వందల కోట్లు రాకుండా పోయాయి. మనం వచ్చాక రూ.990 కోట్లు చెల్లించడం వల్ల రూ.12 వందల కోట్లు పంచాయతీలకు రాబోతున్నాయి. ఇవన్నీ గమనించిన రాష్ట్ర ప్రజలు నిర్ణయం తీసుకుని మనకు పెద్ద మెజారిటీ ఇచ్చారు. టీడీపీ కొత్తగా అధికారంలోకి వచ్చిన పార్టీ కాదు...పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చాం. దేశ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించింది. దేశ రాజకీయాల్లో కీలక సమయాల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించింది. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ ద్వారా ప్రభుత్వాలను ఏర్పాటు చేశాం.ఎలాంటి పదవులు ఆశించకుండా వాజ్ పేయ్ ప్రభుత్వంలో పని చేశాం. టీడీపీ ఒక విశ్వసనీయత కలిగిన పార్టీ. దేశం కోసం, రాష్ట్రం కోసం మాత్రమే పని చేసింది. ఒక నాయకుడికి, పార్టీకి విశ్వసనీయత రావాలంటే ఎంతో సమయం పడుతుంది...దాన్ని పడగొట్టుకోవాలంటే తక్కువ సమయం చాలు. అది నాకైనా మీకైనా. ప్రతి ఒక్కరం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేద్దాం.’ అని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శనీయం‘ప్రధాని మోదీని చూసి నేర్చుకోవాల్సింది ఆయనకున్న పట్టుదల, కృషి. 3 సార్లు ప్రధాని అయినా మళ్లీ రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తున్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలను దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నారు. దేశంలో ఎవరికీ రాని విజయం మోదీ సాధించారంటే దాని వెనక కఠోరమైన శ్రమ, క్రమశిక్షణ ఉంది. పార్టీలో ఎవరూ తప్పు చేయకుండా చూసుకుంటున్నారు. రాష్ట్రంలో ఐదేళ్లు అరాచకం జరిగింది..దీంతో అంతా ఇబ్బంది పడ్డారు, బాధలు పడ్డారు. నన్ను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ నన్ను కలిసిన అనంతరం కలిసిపోటీ చేస్తామని ప్రకటించారు. బీజేపీ కూడా కలిసి పోటీ చేయడానికి ముందుకు వచ్చింది. ఎన్నికల్లో పొలిటికల్ సోషల్ రీ ఇంజనీరింగ్ చేశాం. టీడీపీకి అండగా ఉన్న బీసీలకు ప్రాధాన్యం ఇచ్చాం. ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాని వర్గాలకు సీట్లు ఇచ్చాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి అని నినాదం ఇచ్చాం. ఇప్పుడు గెలిచాం కాబట్టి మన పని అయిపోయిందని అనుకోకూడదు పార్టీ నమ్ముకున్న వారికి కూడా పొత్తు వల్ల సీట్లు ఇవ్వలేక పోయాం. 65 మంది కొత్త ఎమ్మెల్యేలు వచ్చారు. యువత, చదువుకున్న వారు వచ్చారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు 80 మంది దాకా కొత్తవారు ఉన్నారు. పార్టీ కూడా కుటుంబం లాంటిదే. సమస్యలను పరిష్కరించుకుని ముందుకెళ్లాలి. అనుకున్న ఆశయం కోసం మనం పని చేయాలి. వైసీపీ చేయని తప్పు లేదు. ప్రజల్ని బెదిరించారు.. .అన్ని విధాలా దందాలకు పాల్పడ్డారు. అందుకే ప్రజలు 151 సీట్ల నుండి 11 సీట్లకు కుదించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన దౌర్జన్యాలు, బెదిరింపులను తట్టుకుని నిలదొక్కుకు న్నాం... ఎదిరించాం..అండగా ఉన్నాం. అందుకే చరిత్రలో లేని విధంగా 93 శాతం స్ట్రైక్ రేట్ తో సాధించాం. మన ప్రభుత్వంలో కక్షసాధింపులు ఉండవు... అలాగని తప్పు చేసిన వారిని వదిలిపెట్టం. గత ప్రభుత్వం మాదిరి కక్ష సాధింపులకు పాల్పడితే మనకూ వారికి తేడా ఉండదు. టీడీపీకి కొన్ని కుటుంబాలు అంకితం అయ్యాయి...ప్రాణాలకు పణంగా పార్టీ కోసం పని చేశారు.’ క్రమశిక్షణగా ఉందాం ...ప్రజల నమ్మకాన్ని నిలబెడదాం‘సంఘటిత శక్తిగా ఏర్పడి మంచిపని చేస్తేనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాలి. ప్రభుత్వంలో చివరి ఉద్యోగి తప్పు చేసినా సీఎంను అంటారు. ఎన్డీయేలో ఏ కార్యకర్త తప్పు చేసినా అది సీఎం వైపే చూపెడతారు. పార్టీ, ప్రభుత్వం నుండి తలెత్తేవి నావైపే చూపిస్తారు. మీరు మంచి చేసినా, తప్పు చేసినా అవి పార్టీ, ప్రభుత్వానికి వర్తిస్తాయి. అందరికీ ఒకటే చెప్తున్నా....మనం ప్రవర్తించే ప్రధానమే మనకు వచ్చే మెజార్టీపై ఆధారపడి ఉంటుంది. ఈ నాలుగు నెలల పనితీరు ప్రోగ్రెస్ కూడా నా వద్ద ఉంది. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసంతో ప్రజలకు వాస్తవాలు చెప్పాలని 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. అమరావతి, పోలవరం, విద్యుత్, మద్యం, ల్యాండ్ మాఫియా, లా అండ్ ఆర్డర్, ఆర్థిక వ్యవస్థపై ప్రజలకు పరిస్థితిని వివరించాం. గత ప్రభుత్వంలో మద్యం, ఇసుకను, గనులు ఇష్టారీతిన దోచేశారు. గంజాయి విపరీతంగా విక్రయిం చారు. ఎన్నో అత్యాచారాల వెనక గంజాయి మత్తే కారణం. రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు. యేటా రూ.90 వేల కోట్లు వడ్డీలు చెల్లించాలి. భవిష్యత్ బాగుండాలంటే ఎన్డీయే ఉండాలని ప్రజలు విశ్వసించారు. మనపై ఉండే నమ్మకం, పవన్ కళ్యాణ్ పట్ల ఉన్న విశ్వాసం, కేంద్రం నుండి రాష్ట్రాన్ని కాపాడుతుందన్న నమ్మకంతోనే ప్రజలు గెలిపించారు.’ అని గుర్తు చేశారు. దోచుకున్న సొమ్మును బస్తాల కొద్దీ ఖర్చు చేసినా గెలవలేకపోయారు‘ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలిస్తామని చెప్పాం...ఆ విధానం ప్రారంభమైంది డిసెంబర్ నాటికి పూర్తవుతుంది. దాదాపు 70 శాతం గ్రీవెన్స్ నాకు భూ సమస్యలపైనే వస్తున్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. యాక్ట్ రాకముందే ఇలా జరిగిదంటే వస్తే ఇంకెలా ఉండేదో ఆలోచించాలి. పట్టాదారు పుస్తకంపైనా వారి బొమ్మలు వేసుకున్నారు. హద్దులు మిం చి ప్రవర్తిం చారు. పింఛన్లు ఇచ్చిన మాట ప్రకారం రూ.1000 పెంచి ఇస్తున్నాం. రూ.6 వేలు దివ్యాంగులకు, రూ.10 వేలు కిడ్నీ బాధితులకు, పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. అన్నక్యాంటీన్లను 175 ప్రారంభించాం... 203కు పెంచుతాం. ప్రతి నియోజకవర్గంలో ఒక క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. స్కిల్స్ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. 1వ తేదీనే ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు అందిస్తున్నాం. గత మద్యం విధానంలో జరిగిన దోపిడీపై విచారణ చేస్తూనే నూతన మద్యం పాలసీని తెచ్చాం. నూతన ఇసుక పాలసీ తెచ్చాం. అవతలి వారు చేసిన తప్పులు మనం చేస్తే ప్రజలు అనుమానిస్తే పార్టీ ఇమేజ్ దెబ్బతింటుంది. వారసత్వంగా వస్తున్న వ్యాపారం చేసుకుంటే ఏమీ కాదు...కానీ జోక్యం చేసుకుంటే ప్రతిష్ట దెబ్బతింటుంది. వైసీపీ నేతలు బస్తాలు బస్తాలు డబ్బులు దోచుకున్నారు. కోట్లు ఖర్చు పెట్టారు...కానీ గెలిచారా.? నమ్మకం లేకపోతే డబ్బుతో ఏ ఎన్నిక జరగదు. డబ్బులతో ఎన్నికలు జరిగితే 93 శాతం సీట్లు వచ్చేవి కాదు’ అని అన్నారు. రోడ్లపై వాళ్లు గోతులు పెట్టెళ్లారు...మనం పూడ్చుతు న్నాం‘విజయవాడద వరద సమయంలో రాత్రింబవళ్లు పని చేశాం.

గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో వరదలు వచ్చాయి. నీళ్లలోనే నడిచాం...అధికారులను నడిపిం చాం. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో స్వచ్చం దంగా రూ.450 కోట్లపైన విరాళాలను ప్రజలు అందించారు. ఎప్పుడు వరదలు వచ్చినా క్యాంప్ లు పెట్టి వెయ్యి, లేదా రెండు వేలు ఇచ్చేవారు. కానీ మొదటి సారి దేశ చరిత్రలో ఒక్కో ఇంటికి రూ.25 వేలు ఇచ్చాం. వరద సమయంలో నీళ్లు, బిస్కెట్లు, పాలు అందించాం. ఆటోకు రూ.10 వేలు, రూ.3 వేలు బైక్ లకు ఇచ్చాం. డ్రోన్స్ ద్వారా ఆహారం అందించాం. దాదాపు 10 రోజులు ఉండి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చాం. 4.15 లక్షల మందికి రూ.618 కోట్లు పరిహారం కింద అందించాం. రైతులకు గత పాలకులు రూ.1674 కోట్లు బకాయిలు పెట్టారు... రాగానే అవి విడుదల చేశాం. రైతుల నుండి ధాన్యం కొంటే 48 గంటల్లోనే డబ్బులు అందించే విధానం మళ్లీ తీసుకొచ్చాం. రూ.4,500 కోట్ల నిధులతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పనులు ప్రారంభించాం...డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్న ప్రకటించారు. చేపట్టిన పనులు జనవరికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలోని రోడ్లన్నీ గోతులు పడ్డాయి. వాటి మరమ్మతులకు రూ.290 కోట్లు విడుదల చేశాం...మరో రూ.446 కోట్లు మళ్లీ విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. రూ.700 కోట్లు దాదాపు రోడ్లపై గుంతలు పూడ్చడానికి ఖర్చు అవుతుంది. సంక్రాంతికి ముందే రోడ్ల మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించాం. వాళ్లు గోతులు పెట్టారు... వాటిని మనం పూడ్చే కార్యక్రమం చేపట్టాం.’ అని అన్నారు. చరిత్రలో లేని విధంగా గత పాలకుల కక్ష సాధింపులు‘రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా గత పాలకులు కక్ష సాధింపులకు పాల్పడ్డారు. పార్టీ కార్యకర్తల ఆస్తులు, ఆధాయవనరులు నాశనం చేశారు. మన ప్రభుత్వంలో పనులు చేసిన వారికి బిల్లులు ఇవ్వకుండా విజిలెన్స్ విచారణ పేరిట నిలిపేశారు. మనం అధికారంలోకి వచ్చాక రూ.259 కోట్లు నీరుచెట్టు, రూ.50 కోట్లు నరేగాలో పెండింగ్ బిల్లులు ఇచ్చాం. కార్యకర్తలకు న్యాయం చేస్తేనే వారు మనకు అండగా ఉంటారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా దానికి పరిష్కార మార్గం చూపాల్సిన బాధ్యత మనపై ఉంది. జాబ్ ఫస్ట్ విధానంతో దేశంలోనే మొదటి సారిగా ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చేవారికి ప్రోత్సాహ కాలు అదనంగా ఇస్తామని చెప్పాం. 10 శాతం అదనంగా ఉద్యోగాలు కల్పించే వారికి ప్రోత్సాహకాలు మరింత ఇస్తామని ప్రకటించాం. ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఈ ఎంటర్ ప్రెన్యూర్ డెవలెప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ పార్క్, గ్రీన్ ఎనర్జీ....ఇలా 6 పాలసీలు తసుకొచ్చాం. సూపర్ 6 హామీలులాగే సూపర్ 6 పాలసీలు తీసుకొ చ్చాం. ఇవి అమలైతే ఏపీ నెంబర్ వన్ గా అవుతుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కింద అమరావతిలో హెడ్ క్వార్టర్, 5 జోన్లలో 5 ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంట్లో ఒక వ్యవస్థాపకులు ఉండాలి. రతన్ టాటా స్ఫూర్తితోనే ఇన్నోవేష న్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ లు ఏర్పాటు చేస్తాం. ఇందులో రైతులను కూడా భాగస్వాములను చేస్తాం.’ అని అన్నారు. మేనిఫెస్టో హామీల అమలుపై ధైర్యంగా చెప్పండి‘ఎన్నికల మేనిఫెస్టో అమలుపై ధైర్యంగా చెప్పండి. ఇచ్చిన మాట ప్రకారం చెత్తపన్ను రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులు కార్పొరేషన్, గౌడలకు మద్యం షాపుల్లో రిజర్వేషన్లు, అర్చకుల జీతాలు రూ.10 వేలకు పెంపు, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనం పెంపు, దీపదీప నైవేద్యాలకు రూ.5 వేల నుండి 10 వేలకు పెంచాం. వేద పాఠశాలల్లో చదువుకున్న వారికి నిరుద్యోగ భృతి రూ.3 వేలు కూడా అందిస్తాం. చేనేత వస్త్రాలకు జీఎస్టీ ఎత్తేయాలని కేంద్రాన్ని కోరతాం.. కేంద్రం ఇవ్వకుండా రియింబర్స్ చేస్తాం. చేనేత కార్మికుల ఇళ్ల నిర్మాణాలకు అదనంగా రూ.50 వేలు అందిస్తాం. పారదర్శక పాలనలో భాగంగా జీవోలు కూడా ఆన్ లో పెట్టాం. రాజధాని ఒక్కటే ఉంటుంది...అది అమరావతే. విశాఖ ఆర్థిక రాజధానిగా ఉంటుంటి. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. ఓర్వకల్లు, ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తాం. పోలవరానికి రూ.12,517 కోట్లు మంజూరయ్యాయి... .ఫేజ్-1ను రెండేళ్లలో పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం కూడా మళ్లీ ప్రారంభిస్తాం. 95 శాతం చెరువులు, ప్రాజెక్టులు నీళ్లతో కలకలాడుతున్నాయి. ఎప్పుడూ నిండని రిజర్వాయర్లు నీళ్లతో నిండాయి. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసం ధానం చేస్తాం. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టు లు పూర్తి చేస్తాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ కోసం రూ.1 లక్ష కోట్లు పెట్టుబ డులు పెడుతు న్నారు...దీనికి జెన్ కోను కూడా భాగస్వామ్యం చేస్తున్నాం. రైతులకు డ్రిప్ లు అందిస్తున్నాం. పాడి రైతులకు 90 శాతం సబ్సిడీతో షెడ్లు నిర్మిస్తున్నాం.

రాజధాని రైతులకు రూ.400 కోట్లు బకాయిలు చెల్లించాం. శాంతిభద్రతల విషయంలోనూ ఉక్కుపాదం మోపుతున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు అందిస్తున్నాం. ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు ఇవ్వడంతో పాటు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం అందిస్తాం. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తాం. ఆదాయం పెంచి సంక్షేమాన్ని అందిస్తాం. వైసీపీ చేసిన అరా చకం భరించలేక ప్రజలు మనల్ని గెలిపిం చారు... మనల్ని ప్రజలు గెలిపించారు. మళ్లీ గెలవాలి అంటే ఎన్డీయే చేసే పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపించాలి’ అని సీఎం అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా దోచుకో.. పంచుకో.. తినుకో.. మాఫియా

అడిగే స్వరం వినపడకుండా చేయాలని ఆరాటపడటం జరుగుతున్నాయి. వీటికి తోడు మార్పులు తీసుకువస్తున్నామంటూ స్కామ్ లకు తెర లేపుతున్నారు. ఇదీ వాళ్ల మోడస్ ఆపరేండ. ఏ రకంగా అవినీతి చేస్తారన్నదానికి కొన్ని ఉదాహరణలు చెబుతాను. ఇసుకకు సంబంధించి ఎంతటి దారుణాలకు పాల్పడుతున్నారో గమనిం చండి. ఎన్నికల సమయంలో ఏమన్నా రు..ఇసుక ధరలు విఫరీతంగా పెంచారని అన్నారు. వీళ్లందరిని ఒక్కటే అడుగుతున్నాను. ఈ రోజు రాష్ట్రంలో దాదాపుగా 141 నియోజకవర్గాల్లో యావరేజ్ గా లారీ ఇసుక రూ.30 వేలు పైగా ఉంది. కొన్ని చోట్ల లారీ ఇసుక రూ.60 వేలు పైగా ఉంది. ఒకవైపు ఇసుక ఉచితం అంటారు. మరోవైపు చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి గతంలో వచ్చే ఆదాయం సున్నా అయ్యింది. రేట్లు చూస్తే గతంలో ఉన్న రేట్ల కన్నా రెండింతలు పెరిగాయి.గత ప్రభుత్వం 80 లక్షల టన్నుల ఇసుకను నిల్వ పెడితే..ఈ ప్రభుత్వం రాగానే స్టాక్ యార్డ్లను ఖాళీ చేసింది. ఇవన్నీ వాస్తవాలు కనిపిస్తున్నాయి. దోపిడీ ఏ స్థాయిలో ఉందో టెండర్ డాక్యుమెంట్ చూడాలని వీడియో ప్రదర్శించారు. రెండు రోజులు మాత్రమే టెండర్లకు అవకాశం ఇచ్చారు. అందరూ దసరా పండుగలో నిమగ్నమై ఉంటే 180 రీచ్‌లకు టెండర్లు పిలిచారు. 8వ తేదీ బిడ్ నోటీసు ఇచ్చారు. 10 తేదీ వరకు అవకాశం ఇచ్చారు. రెండు రోజుల్లో ఎవరైనా టెండర్లు వేస్తారా?. ఎవరైనా పొరపాటున టెండర్ వేస్తే బెదిరించడం, ఒక మాఫియా తయారైంది. ప్రభుత్వమే దోచుకునే కార్యక్రమం ఇది. నీకింతా, నాకింత అంటూ పంచుకోవడం.. ఇంత దారుణంగా మాఫియా సామ్రాజ్యం నడుపుతున్నారు.2014-2019 మధ్యలో కూడా ఇలాగే దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడమే..అప్పుడు కూడా ఇసుకను దోచుకున్నారు. మొదట డ్వాక్రా మహిళలకు ఇసుక టెండర్లు అన్నారు. ఆ తరువాత వాళ్ల నుంచి చంద్రబాబు తన మనుషులకు రీచ్‌లను అప్పగించారు. చంద్రబాబు ఇంటి పక్కనే పొక్లెన్లు పెట్టి తోడుకొని దోచుకున్నారు.

ఇప్పుడు భాగస్వాములుగా ఉన్న పార్టీలు భయం వీడి దోచుకుంటున్నారు. అడిగే వారు లేరని రెచ్చిపోతున్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో పారదర్శంగా ఇసుక పాలసీ ఉండేది. దోపిడీకి అవకాశం లేని విధంగా ఇసుక పాలసీ ఉండేది. కేంద్ర ప్రభుత్వ ప్లాట్‌ఫాంపై ఈ-టెండర్లు పిలిచాం. ఎవరైనా పాల్గొ నవచ్చు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆదా యం వచ్చేలా అత్యధిక బిడ్డర్లకు కాంట్రా క్ట్ ఇచ్చాం. రాష్ట్ర ప్రభుత్వానికి కచ్చితంగా రాయితీ కట్టేలా చూశాం. ఏడాదికి రూ.700 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా పారదర్శకంగా ఈ-టెండర్ ద్వారా ఆరోజు పాలసీ తెచ్చాం. ఈ రోజు ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు. ఎవరికి ఉచితంగా ఇసుక ఇస్తున్నానని ప్రశ్నిస్తున్నాను.గతంలో ఏ నియోజకవర్గంలో ఎంత రేటుకు ఇసుక అమ్మాలని ప్రతి వారం పేపర్లో ప్రకటనలు వచ్చేవి. ప్రభుత్వంసూచించిన రేట్ల కంటే ఎక్కువకు అమ్మితే చర్యలు తీసుకునేవాళ్లం. ఇసుక రేట్లు ఇప్పుడు రెండింతలు ఎక్కువకు అమ్ముతున్నారు. ఇసుక కొనాలనుకుంటున్నా కూడా వీళ్లే కృత్రిమ కొతర సృష్టించి దోచుకుంటున్నారు.ఎన్నికల సమయంలో ఏ మాదిరిగా అబద్ధానికి రెక్కలు కట్టారో చూడవచ్చు. ఎవరి హయాంలోనైనా అవే మద్యం డిస్లరీలు ఉండేవి. రాష్ట్రంలో 20 డిస్లరీలు ఉంటే ఇందులో 14 డిస్టరీలు చంద్ర బాబు హయాంలోనే వచ్చాయి. మిగిలిన ఆరు డిస్టరీల లైసెన్సు అంతకు ముందు వచ్చినవే. వైయస్ఆర్‌సీపీ హయాంలో ఒక్కదానికి కూడా పర్మిషన్ ఇవ్వలేదు. అదే లిక్కరే ఉంది. వెంటనే అబద్ధాలకు రెక్కలు కట్టి నాసిరకం మద్యం అంటూ దుష్ప్రచారం చేశారు. చంద్రబాబు ఎన్నికల సమ యంలో రూ.99లకే లిక్కర్ ఇస్తామని ఊదరగొట్టారు. చంద్రబాబు ఏరకంగా స్కామ్‌లుగా మార్చుతారో ఇది ఇక ఊదాహరణ. ఎన్నికల అయిపోయిన తరువాత పరిస్థితి చూస్తే ..ఐదు నెలలు కావొస్తుంది. చంద్రబాబు హయాంలో బ్రాండ్లు చూస్తే ఆశ్చర్యమనిపిస్తుంది. అప్పట్లో భూమ్ భూమ్ బీర్, ప్రెసిడెంట్ మెడల్, పవన్ స్టార్ 999, రష్యాన్ , హెవెన్స్ డోర్, క్రేజీ డార్క్, నెఫోలియన్, సెవెన్త్ హెవెన్, హైద్రాబాద్ బ్రాండ్ విస్కీ, బ్లామ్ డే..బ్రాండ్లు ఉండేవి. చివరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉంటూ కూడా చంద్రబాబు కొత్త బ్రాండ్లు రిలీజ్ చేశారు. 14.05.2019లో కొత్త బ్రాండ్లు చంద్రబాబు రిలీజ్ చేశారు.అవే డిస్టరీస్, బ్రాండ్లు మారుతాయి, నోటిఫైడ్ డిస్లరీలు అవునా? కాదా అన్నది మాత్రమే తేడా. అదే క్వాలిటీతోనే మద్యం వచ్చింది. చంద్రబాబుహయాంలో అమృతం, వేరే ప్రభుత్వం వస్తే విషం అంటూ ప్రచారం చేస్తారు. ఇప్పుడు చంద్రబాబు వచ్చారు కదా..అవే బ్రాండ్లు వస్తున్నాయి కదా? ఒక పద్ధతి ప్రకారం మద్యం మాఫియాను నడుపుతున్నారు.మా ప్రభుత్వ హయాంలో మద్యాన్ని నిరుత్సాహపరిచాం. మద్యం దుకాణాలు 4380 ఉంటే..అందులో 2038 షాపులు తగ్గించాం. లాభాపేక్ష ఉంటే మద్యాన్ని నియంత్రించలేమని ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపింది. లిక్కర్ షాపుల టైమింగ్స్ మార్చాం. పర్మిట్ రూములు రద్దు చేశాం. బెల్ట్‌షాపులు కట్టడి చేశాం. చంద్రబాబుహయాంలో 43 వేల బెల్ట్‌షాపులు ఉండేవి. నేను వచ్చిన తరువాత ఇవన్నీ రద్దు చేశాం. వైయస్ఆర్‌సీపీ హయాంలో మద్యం ద్వారా రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా చూశాం. చంద్రబాబు హయాంలో ప్రతి ఏటా వ్యాల్యూమ్ పెరిగింది. 2014-2019 మధ్యలో 3.80 కోట్ల కేసులు విక్రయించారు. మన హయాంలో వాల్యూమ్స్ నిరుత్సాహ పరుస్తూ, నియంత్రిస్తూ తీసుకున్న చర్యల వల్ల తగ్గించాం. వైయస్ఆర్‌సీపీహయాంలో మ ద్యం ద్వారా రాష్ట్ర ఆదాయం కూడా తగ్గలేదు. పేద వా డికి మంచి చేశాం. చంద్ర బాబు హయాంలో ఆయన చేసింది ఏంటని గమనిస్తే.. ఈ రోజు చంద్రబాబు దోపిడీ ఏ రకంగా ఉందంటే..మద్యం రేటు తగ్గిస్తా డట.. తద్వారా క్వాలిటీ తగ్గించి, ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని తగ్గించి డిస్లరీల వాల్యూమ్స్ పెంచి డిస్లరీల ఆదాయం పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా నడుస్తున్న షాపులను రద్దు చేశాడు. మాఫియా సమ్రాజ్యానికి ఈ రోజు చంద్రబాబు మద్యం షాపులను కట్టబెట్టాడు. మద్యం షాపులన్నీ కూడా చంద్రబాబు తన మాఫియాకు కట్టబెట్టాడు. 30 శాతం కమీషన్లు ఇవ్వాలని బెదిరించడం, మాట వినకపోతే కిడ్నాప్ చేయడం, టెండర్ ద్వారా షాపులు పొందిన వారిపై దాడులు చేస్తున్నారు. ప్రతి నియోజక వర్గంలోనూ ఇదే. చందరబాబుకు ఇంత, ఎమ్మెల్యేకు ఇంత, మాఫియా ముఠాకు ఇంత అంటూ పంచుకుంటున్నారు. లిక్కర్ పాలసీ మంచి చేసేది అయితే , ఎందుకు ఎమ్మెల్యేలు ఈ మాదిరిగా కిడ్నాపులు చేస్తున్నారు. దాడులు చేయిస్తున్నారు, ఎందుకు బెదిరిస్తున్నారు.ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువకు మద్యాన్ని విక్రయించి వీళ్లంతా పంచుకుంటారు. ఇప్పటికే ఎమ్మార్పీల కంటే ఎక్కువకు మద్యాన్ని అమ్ముకుంటున్నారు. రెండు రోజులు పోతే పర్మిట్ రూములు పక్కనే వెలుస్తాయి. గ్రామాల్లో బెల్ట్‌షాపులు వస్తాయి. మాఫియా సామ్రాజ్యం రెచ్చిపోతుంది. చంద్ర బాబు రూ.99లకే మద్యం ఇస్తామంటున్నాడు. ఇది కూడా ఒక స్కామే. కొద్ది రోజులు ఆగితే అది కూడా బయటకు వస్తుంది. తక్కువ రేటుకు ఇస్తున్నాడంటే అందులో ఎంత క్వాలిటీ ఉంటుందో అర్థం చేసుకోవాలి. ప్రజల జీవితాలే కాదు..ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. ఇందుకోసం డిస్ట్రిబూషన్ చానల్‌ను కంట్రోల్‌లోకి తీసుకున్నాడు. చంద్రబాబు అబద్ధా లకు ఏ స్థాయిలో రెక్కలు కడుతారంటే.. స్కిల్ స్కామ్‌లో ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ మధ్య కాలంలో ఈడీ ఒక పత్రిక ప్రకటన గమనిస్తే.. ఇందులో చంద్రబాబుకు ఈడీ క్లీన్ చీట్ ఇచ్చినట్లు ఎక్కడైనా ఉందా? ప్రెస్‌నోట్‌లో ముఖ్యాంశాలు వీడియో రూపంలో మీడియాకు వైయస్ జగన్ వివరించారు. ఈడీ లెటర్ చదివితే ఎవరికైనా అర్థమవుతుంది. ఇదే కేసులో చంద్రబాబుతో పాటు సుమన్‌బోస్, వికాస్ కల్వేకర్ నిందితులే.

ప్రజాభూమి



# రేపు వేంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

## - మానవత వేంపల్లి శాఖ చైర్మన్ చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో ఆర్థో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వేంపల్లి మానవత శాఖ చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి , కో - చైర్మన్ కావలి కృష్ణ తేజ లు తెలిపారు. అందుకు సంబంధించిన ప్రచార రథాన్ని అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఫిజియోథెరఫి డాక్టర్ యోగేశ్వర బాబు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ అవకాశాన్ని వేంపల్లి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు వారు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో కీళ్ల నొప్పులు, ఎముకల సాంద్రత, నరాల బలహీనత, యూరిక్ ఆసిడ్, రక్త పరీక్షలు తదితర జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చక్రపాణి రెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్ ల కొరకు 9502485242 , 9959606506 నంబర్ లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా చైర్మన్ చక్రపాణి రెడ్డి తెలిపారు.

# చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాభూమి, వేంపల్లె



కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి రాషీదా కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. శుక్రవారం బిడ్డాల మిట్టలోని చిన్నారి రషీదాను ఆటో ఫైనాన్స్ మేనేజర్ చాగలేటి వెంకటేష్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పెండ్లిమర్రి మండల కన్వీనర్ మహబూబ్ బాషాలు పరామర్శించి చిన్నారి తల్లిదండ్రులైన మహమ్మద్, షేక్సునా లకు రూ 21 వేలు ఆర్థిక సహాయం అందించారు. వేంపల్లెలోని బిడ్డాల మిట్టలో నివాసం ఉంటున్న నిరుపేదలైన మహమ్మద్ కార్పెంటర్ పని చేసుకొని కుటుంబాన్ని పోషించుకొంటున్నాడు. చిన్నారి రాషీదా పుట్టిన రెండు సంవత్సరాలు నుండి కిడ్నీలు చేడిపోవడంతో దయాలసిస్ చేసుకొంటున్నట్లు చెప్పారు. ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగానే ఉండడంతో చిన్నారి రషీదాను డయాలసిస్ చేయించేందుకు తల్లిదండ్రులు చాల అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ విషయం తెలుసుకొని స్నేహితులు అందరూ కలిసి చిన్నారి కోసం తొచిన సహాయం చేసినట్లు తెలిపారు. మరింత ఆర్థిక సహాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దయాలసిస్ చేసేందుకు ఎక్కువగా డబ్బులు ఖర్చు అవుతుండడంతో కుటుంబాన్ని చిన్నారి తండ్రి మహమ్మద్ పోషించుకొనేందుకు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలిపారు. కావున మరింత మంది దాతలు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దాతృత్వం కలిగిన వారందరూ మంచి హృదయంతో నిరుపేద కుటుంబం అయిన చిన్నారి రషీదాను ఆదుకొనేందుకు 7995043294 నెంబర్ కు ఫోన్ ఫే కు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ ఆర్థిక సహాయం అందజేసిన వారిలో కె. రాజా ఉన్నారు.

# విచ్చలవిడిగా బెల్టుషాపులు.. పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

కాశి నాయన, కలసపాడు, పోరుమామిళ్ల మండలాలలో అనధికారికంగా బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. అయినా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. బెల్టు షాపుల నిర్వాహకులు ఇండ్ల మధ్యలో మద్యాన్ని విక్రయిస్తుడటంతో దారిలో వస్తున్న మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా మద్యం విక్రయిస్తున్నారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ దందా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేసి అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని, అలాగే బెల్టు షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సరఫరా చేస్తున్న షాపుల లైసెన్సులు రద్దు చేయాలని స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

ప్రజాభూమి, వేంపల్లె



కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు పేర్కొన్నారు. శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా వేంపల్లెలోని బిడ్డాల మిట్టలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి టిడిపి నేతలు, అధికారులు కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు మరియు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అయా పనులు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. 75 లక్షలతో అయా ప్రాంతాల్లో సిమెంటు రోడ్లతో పాటు ఆయా అభివృద్ధి పనులు చేపట్టుతున్నట్లు చెప్పారు. షాదీఖానా సమీపంలో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డుకు టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి టెంకాయ కొట్టి పనులను ప్రారభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిఓ పార్వతి, టిడిపి నాయకులు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, వేమనారాయణ, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, డక్కా రమేష్, సింగారెడ్డి ఆదిత్యా రెడ్డి, వెంకటేష్, చంటి, కిషోర్, హరి, వేమకుమార్ బీజేపీ నాయకురాలు సుష్మా తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం పట్టణంలో విద్యుత్ లైన్ ల మరమ్మత్తుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శుక్రవారం తెలిపారు. 33 కేవి, 11 కేవి లైన్ ల అత్యవసర మరమ్మత్తుల కారణంగా 33/22 కేవి ఇండోర్ సబ్ స్టేషన్, శ్రీకంఠాపురం విద్యుత్ ఉపకేంద్ర పరిధిలోని ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులందరూ దీనికి సహకరించాలని కోరారు.

# రూ.1.30కోట్లతో సిసి రోడ్ల పనులు ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురంటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలో నిబేవిన హల్లి, సంతేబిదనూరు గ్రామాల్లో రూ. 1.30కోట్లతో నూతన సిసి రోడ్ల పనులను ఎంపిడిఓ సరస్వతి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి బేవినహల్లి గ్రామంలో రూ. 70లక్షలతో 7 సిసి రోడ్డు పనులు, సంతేబిదనూరు గ్రామంలో రూ.60లక్షలతో 4 సిసి రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర నాయకులు బేవినహల్లి ఆనంద్, ఎఈ పి ఆర్ లక్ష్మి నాయక్, ఎపిఓ లలిత కుమారి, సచివాలయ ఉద్యోగులు, ఆయా గ్రామల నాయకులు పాల్గొన్నారు.

# రేపు ఉచిత మూర్ఛవ్యాధి వైద్య శిబిరం

ప్రజాభూమి, హిందూపురంటౌన్

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ ఆదివారం పట్టణంలోని అల్ హీలాల్ పాఠశాల ఆవరణంలో ఉదయం 10 గంటల నుంచి మూర్ఛ వ్యాధి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు జెవివి అధ్యక్ష,కార్యదర్శులు రామకృష్ణ, డాక్టర్ ఇ. టి. రామమూర్తిలు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిగి మండలం దివ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు పాల్గొని శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ అవకాశాన్ని మూర్ఛ రోగులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# కాకినాడ పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమైన 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు..

## -క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్,

## - కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే 68వ అంతర జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటున్న వివిధ జిల్లాల విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడంతో పాటు ఆత్మ విశ్వాసంతో పోటిలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. శుక్రవారం కాకినాడ పట్టణం రాజా ట్యాంకు వద్ద ఉన్న స్కేటింగ్ ఇండోర్ స్టేడియంలో పాఠశాల విద్యాశాఖ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి ప్రారంభించారు. రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవం సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాతీయ జెండాను, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్..ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా సమాఖ్య జెండానుబీ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస రావు.. జిల్లా క్రీడా సమాఖ్య జెండాను ఎగురువేసి, క్రీడాకారులందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే క్రీడా జ్యోతిని వెలిగించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ అండర్ -11, 14, 17, 19 బాల బాలికలకు నిర్వహిస్తున్న ఈ స్కేటింగ్ పోటీలు నేటి నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు సంబంధించి 13 జిల్లాల నుంచి సుమారుగా 400 మంది క్రీడాకారులు ఈ పోటిలలో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో



పాల్గొంటున్న వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడంతో పాటు ప్రతి పోటీలోను ఆత్మ విశ్వాసంతో పాల్గొనాలని పట్టుదలతో విజయం సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా తెలిపారు.

కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలు కాకినాడ పట్టణంలో నిర్వహించుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. అధునాతన సౌకర్యాలతో రూపొందించిన ఈ స్కేటింగ్ ఇండోర్ స్టేడియంలో రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో స్కేటింగ్ పోటీలు నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందన్నారు. వివిధ జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి, మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ట్రెజరర్ సీహెచ్.రమేష్, జిల్లా పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి రాజు, జిల్లా క్రీడా సమాఖ్య సెక్రెటరీ, 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లంక జార్జి, ఇతర పీఈటీలు కె.నూకరాజు, జీ.రవి సుందర్ కౌర్, జీ.సుధాకర్, కె. పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# అసంబద్ధంగా పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

## -నూతన కమిటీ చెల్లదంటున్న గ్రామ పెద్దలు, ప్రజలు

## -ఆలయ కమిటీ చైర్మన్గా గంజి రాముడే

ప్రజాభూమి, రాప్తాడు

గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల తీర్మానం లేకుండానే పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయం నూతన కమిటీనీ ఎలా ఎన్నుకుంటారని ఎన్నిక పూర్తి అసంబద్ధంగా , ఏకపక్షంగా జరిగిందని ఈ కమిటీ ఎన్నిక చెల్లదని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు , ఆలయ కమిటీ సభ్యులు అన్నారు . శుక్రవారం పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయం వద్ద రాప్తాడు గ్రామ పెద్దలు ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఆలయ కమిటీ చైర్మన్గా గంజి రాముడు కొనసాగుతున్నారని ఆయన ఆధ్వర్యంలో దేవాదాయ టిటిడి శాఖల నిధులతో నూతన ఆలయం నిర్మాణ పనులు జరుగుతున్నాయని దేవాలయ అభివృద్ధికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కమిటీ చైర్మన్గా గంజి రాముడు సొంత నిధులు వెచ్చించి నిర్మాణ పనులు చేపట్టారని ఇలాంటి తరుణంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తీర్మానం లేకుండా రాప్తాడు కు చెందిన చెడిపోతుల ఆంజనేయ వెంకటరాముడును చైర్మన్గా వైస్ చైర్మన్గా చిల్లర లక్ష్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పూర్తిగా అసంబద్ధమని ప్రశ్నించారు ఈ ఎన్నిక చెల్లదని వెంకటరమణ స్వామి



ఆలయానికి సంబంధించిన రికార్డ్స్, తాళాలు , అన్ని రసీదులు తమ వద్దనే ఉన్నాయని ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు గంజి రాముడే చైర్మన్గా కొనసాగుతారని అన్నారు ఒకవేళ ఆయనను చైర్మన్గా తొలగించాలంటే ముందుగా గ్రామంలో దండోరా వేయించి శివాలయం దగ్గర గ్రామ ప్రజలు పెద్ద మనుషులు ఆలయ కమిటీ సభ్యులు సమావేశమై అందరి తీర్మానంతో ఆలయ చైర్మన్గా ఆయనను తొలగించి నూతన చైర్మన్ ను కమిటీ ను ఎన్నుకోవాల్సి ఉంటుందని అన్నారు.

గ్రామంలో ఎవరు పడితే వారు చైర్మన్ ను వైస్ చైర్మన్ ను ఎన్నుకుంటే అది కరెక్టు కాదు అని గ్రామ ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాకేం బోయ ముత్యాల వెంకట రాముడు , కమిటీ సభ్యులు పంపు దుబ్బ నారాయణ , అంతే నారాయణ బోయ మారుతి తలారి లక్ష్మీనారాయణ బోయ నాగరాజు ,జూటూరు రాజన్న , గ్రామ పెద్దలు కొండూరు బీరన్న, పామేల కొండప్ప , దండు వన్నూరప్ప ,బులగొండ నారాయణస్వామి , గంజి పండ, పెద్ద ఉజ్జినప్ప, గంజి లక్ష్మన్న ,అద్ర నారాయణస్వామి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు .

# రేపు తిరుచానూరులో గాండ్ల, తెలికుల వివాహ పరిచయ వేదిక

## విచ్చేస్తున్న ఏపీ, పరిసర రాష్ట్రాల కులస్తుల వధూవరులకు సంబంధీకులు

## తిరుపతి జిల్లా అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నాయకుల పిలుపు

ప్రజాభూమి, రాయలసీమ ప్రతినిధి



ఈ నెల 20వ తేదీన (ఆదివారం) తిరుపతి సమీపంలోని తిరుచానూరు రోడ్డునందున్న పద్మావతి కన్వెన్షన్ సెంటర్ లో అఖిల గాండ్ల, తెలికుల వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నాయకులు వెల్లడించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘ నాయకులు శాకం ప్రభాకర్, చంద్రకాంత్, గుణశేఖర్, బండారు శ్రీనివాసులు, తదితరులు మాట్లాడుతూ, ఈ వివాహ పరిచయ వేదికను తిరుపతి జిల్లా, పరిసర ప్రాంతాలు, రాష్ట్రంలోని గాండ్ల, తెలికుల సామాజిక వర్గీయులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్న వారు వారి వధూవరుల బయోడేటాతో పాటు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తమ వెంట విధిగా తీసుకు రావాలని వారు సూచించారు. తెలంగాణ, తమిళనాడు , కర్ణాటక లతో పాటు మన ఏపీ నుండి వధూవరుల సంబంధీకులు విచ్చేస్తున్నారని వారు తెలిపారు.

# అధికారంలోకి రాగానే బాదుడే... బాదుడు..!!!

## -ఇది న్యాయమా బాబూ

## -సిపిఎం జిల్లా నాయకులు జెడ్పీ శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



గతంలో ప్రతి పక్షంలో ఉన్న సమయంలో అప్పటి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచితే బాదుడే... బాదుడు పేరుతో ఆందో ళన చేసిన టిడిపి... అధికారంలోకి రాగానే ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై బాదుడే.. బాదుడును కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని సిపిఎం జిల్లా నాయకులు జెడ్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం విద్యుత్ చార్జీల పేరుతో భారాన్ని మోపడం సరైనది కాదని, వెంటనే మోపిన భారాన్ని ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు జెడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ, నిత్యావసర ధరలు ఆకాశానందుతున్నాయని, వరుస తుఫాను కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, సరైన ఉపాధి లే క చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేక సామాన్య, మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానా నింపుకోవడానికిశ ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై రూ.814 కోట్ల భారం వాన్ని వేసేందుకు చర్యలు చేపట్టడం బాధాకరమన్నారు. ఎనిమిది నెలలకు ముందే విద్యుత్ సంస్థలు విద్యుత్తు నియంత్రణ మండలికి ప్రతిపాదనలు పంపిన కాలయాపన చేసి, కనీసం అసెంబ్లీలో కూడా చర్చించకుండా, ప్రజాభిప్రాయం సేకరించకుండా 12 పి టి సి లపై ఒకేసారి హడావిడిగా విచారణ చేపట్టడం తగదన్నారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో ఇదే ట్రూ అఫ్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచితే బాదుడే బాదుడని ప్రజలపై కరెంటు చార్జీలు పెంచారు. మేము అధికారంలోకి వస్తే చార్జీలు పెంచమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మాట మార్చి కరెంటు చార్జీలు పెంచడానికి ప్రయత్నం చేయడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఇది ఎంత వరకు న్యాయమన్నారు. ట్రూ అప్ చార్జీల పెంపును వెంటనే ఉపసహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమణ, బాబావలి, రాము, సదాశివా రెడ్డి, ఆంజినేయులు, నందీశ్వర, నాగప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు ట్రూ అప్ చార్జీలు వినియోగదారులపై మోపవద్దు

## పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పోస్ట్ భర్తీ చేయాలి

## సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల శిక్షణా కేంద్రాన్ని కడప నుండి తరలించవద్దు.

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప



ముఖ్య మంత్రి మాటలకు,చేతలకు పొంతన లేదు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచం.ఇంకా తగ్గిస్తాం అని,వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే జీవో 22 ను రద్దు చేస్తామని ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి హామీ ఇచ్చింది.అధికారంలోకి వచ్చి 4 నెలలు దాటినా జీవో 22 ను రద్దు చేయలేదు.ట్రూ అప్ చార్జీల పేరుతో 2022-23కు రు 8114 కోట్లు,2023-24కు రు 11826 కోట్లు అదనపు భారం విద్యుత్ వినియోగదారుల మీద వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.అధికారం లోకి వస్తే 20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చింది .4 నెలలు దాటినా 20 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పోస్ట్ 4 నెలలుగా ఖాళీగా వుంది. అందువల్ల నోటిఫికేషన్లు, షెడ్యూల్లు విడుదల కావడం లేదు.వాయిదా పడ్డ గ్రూప్1,2 పరీక్షల నోటిఫికేషన్లు రాలేదు.21 రకాల పరీక్షలు పెండింగ్ లో ఉన్నాయి. లక్షలాది మంది నిరుద్యోగ యువత వేల రూపాయలు ఖర్చు పెట్టి శిక్షణ తీసుకుంటూ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారు.రాయలసీమను రతనాల సీమ చేస్తానని చంద్ర బాబు చెప్పడం హాస్యాస్పదం. 2023 డిసెంబర్ 4 న కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడకు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేయగా చంద్ర బాబు ప్రభుత్వ 2024 సెప్టెంబర్ 24 న జీవో 56 ద్వారా దీనిని అమరావతికి తరలించింది.ఇది దుర్మార్గమైన చర్య.

డిమాండ్లు:-1.ట్రూ అప్ చార్జీల భారం విద్యుత్ వినియోగదారుల మీద మోపవద్దు.2.వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే జీవో 22 ను రద్దు చేయాలి.3.పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పోస్టును వెంటనే భర్తీ చేసి నోటిఫికేషన్లు విడుదల చేయాలి.4.జీవో 56 ను రద్దు చేసి ఎమ్మెస్ఎంఇ సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడలోనే కొనసాగించాలి.

# తెదేపా నేత వెంకటేశ్వరరావు మృతికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సంతాపం

ప్రజాభూమి, ఏలూరు



చింతలపూడి తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు మృతి తనను కలచి వేసిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి వెంకటేశ్వరరావు చేసిన కృషిని, సేవలను స్మరిస్తూ వారికి అశ్రు నివాళి అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి. అంకిత భావంతో పనిచేసిన వెంకటేశ్వరరావును కోల్పోయినందుకు బాధగా ఉందని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడి ఈ రోజు తుది శ్వాస విడిచిన వెంకటేశ్వరరావు లాంటి సీనియర్ నాయకుడిని కోల్పోవడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని వెల్లడించారు.పార్టీ సిద్ధాంతాలు నచ్చి చంద్రబాబు నాయకత్వంలో పని చేసిన సీనియర్ నేత వెంకటేశ్వరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.పోలీసు బాబాయ్ గా ఆప్యాయంగా పిలుచుకునే వెంకటేశ్వరరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పల్లెపండుగ.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమం తోడ్పడుతుందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ అన్నారు. మండలంలోని తాడితోట గ్రామంలో పల్లె పండుగకార్యక్రమంలోభాగంగా శుక్రవారం సిసి రోడ్డుకు బుట్టాయిగూడెం సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరాటం సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ఎన్నికల ప్రచార సమయంలో తాడితోట గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీ ప్రకారం రూ. ఆరు లక్షల వ్యయంతో 125 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నల్లూరి కృష్ణమోహన్, జనసేన నాయకులు కరాటం సునీల్, కైగాల సూరిబాబు, కరిమికొండ శివాజీ, తీగల గోపాలకృష్ణ, సచివాలయ, గ్రామపంచాయతీ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో పేదలపై భారం తగదు. సిపిఎం నిరసన కార్యక్రమం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో పేదలపై ఆర్థిక భారం వేయడం తగదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. స్థానిక విద్యుత్ ఉపకేంద్రం వద్ద శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రవి మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీల పేరుతో పేదలపై మోయలేని ఆర్థిక భారం వేయడం తగదని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని అన్నారు. ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు విధానం రద్దు చేయాలని, ట్రూ ఆఫ్ సర్దుబాటు అదనపు చార్జీలు వసూళ్లు నిలిపివేయాలన్నారు. రాష్ట్రంలో స్టార్ మీటర్ల వినియోగం వ్యతిరేకించాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత కరెంట్ ఇస్తామని చెబుతూనే పేదలపై భారాలు మోపడం కూటమి ప్రభుత్వంకు తగదని అన్నారు. ప్రభుత్వం పేదలపై విద్యుత్ భారాలు మోపితే 2000 సంవత్సరం నాటి విద్యుత్ ఉద్యమం పునరావృతం అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి. రామకృష్ణ,నాయకులు మొడియం నాగమణి, తామ ముత్యాలమ్మ,ఏ,ఫ్రాన్సిస్, పోలోజు నాగేశ్వరావు, ఉడతా వెంకటేష్, చంద్రు బుల్లెమ్మ, వెట్టి వీరయ్య, కారం భాస్కర్, టి.వెంకటలక్ష్మి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి,వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలో ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తే తమకు తెలియపర్చాలని అంగన్వాడి సూపర్వైజర్ మయూరి తెలిపారం. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్బంగా సూపర్ వైజర్ మయూరి , భౌతిక శాస్త్ర అధ్యాపకులు సుజాత మాట్లాడుతూ, బాల్య వివాహాలు అనేది సమాజంలో క్లిష్టమైన సమస్యగా మారిందని, దీనిని సమూలంగా నిర్మూలించాలని,బాల్య వివాహాల ను ప్రోత్సహించరాద న్నారు.బాల్య వివాహాల వలన అభివృద్ధికి నాంది అయిన విద్యను అందుకోలేరని.ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే దగ్గరలో ఉన్న ఏదైనా ప్రభుత్వ అధికారులకు గానీ, టోల్ ఫ్రీ నెంబర్ 112 లేదా 1098 కు తెలియపరచాలని తెలపడం జరిగింది.అనంతరం విద్యార్థులతో అంగన్వాడి కార్యకర్తలతో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కాలేజి ప్రిన్సిపాల్ నాగేశ్వరావు,అంగన్వాడి కార్యకర్తలు, కళాశాల లోని విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె పండుగలు సిసి రోడ్లకు ప్రారంభోత్సవం

ప్రజాభూమి,టి.నరసాపురం



పల్లె పండుగ లో భాగంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేర పోల వరం శాసనసభ్యులు చిర్రీ బాల రాజు సూచన మేర మండలం లోని బండి వారి గూడెం గ్రామపంచాయతీ సీతంపేట గ్రామంలో సిసి రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో బండి వారి గూడెం గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ శ్రీమతి నాళం టీరిష గ్రామపంచాయతీ సెక్రటరీ నాగలక్ష్మి తెలుగుదేశం సీనియర్ నాయకులు నాళం కాశి మండల జనసేన ప్రధాన కార్యదర్శి సాయిల వెంకటేశ్వరరావు (వెంకట్) బండి వారి గూడెం జనసేన గ్రామ కమిటీ గ్రామ కమిటీ అధ్యక్షులు పాపోలు సుబ్రహ్మణ్యం ట మండల బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు పాపులు పూర్ణ శేఖర్ ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు

# హైదరాబాదు జంగారెడ్డిగూడెం రోడ్డుపై రాస్తారోకో ధర్నా

**జంగారెడ్డిగూడెం బైపాస్ వద్ద ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు ఆందోళన. ఇసుక ట్రాక్టర్లు రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అడ్డుకొని రెవెన్యూ అధికారులు అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపణలు.**

ప్రజా భూమి, కామవరపుకోట/ జంగారెడ్డిగూడెం



కూటమి ప్రభుత్వం 100 రోజు పాలన పూర్త అవ్వక మునుపే అనేక మండలాలలో ఇసుక గురించి స్వపక్షం , ప్రతిపక్షం నేతలు నాయకులు అలకలు ఉన్నప్పటికీ సర్దుబాటు కానీ పరిస్థితి నెలకొంది. అనేక ప్రాంతాలలో ఇసుక వలన అంతర్గతంగా కుమ్ములాటలు కూడా జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. జంగారెడ్డిగూడెం మండలంలోని శ్రీనివాసపురం బైపాస్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన రాస్తారోకోతో హైదరాబాదు రాజమండ్రి రహదారిని దిగ్బంధనం చేశారు ఆందోళనకారులు.ఇసుక కొరత వలన తామంతా డ్రైవర్లు , తాపీ పనివారు , కూలీలు రోడ్డున పడ్డామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒంటిపై డీజిల్ పోసుకొని నిరసన వ్యక్తం చేసిన ట్రాక్టర్ డ్రైవర్ చావడానికి అయినా సిద్ధమైననని మా పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రభుత్వంలో పై స్థాయి రాజకీయ నాయకులు ఉచితంగా తోలుకోమంటున్నారు. కానీ మండల స్థాయిలో అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ పోలీసులు కానీ మమ్మల్ని విపరీతమైన హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత్యంత లేని పరిస్థితిలోని నేడు రోడ్డెక్కాల్సిందే వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఇసుకను ఉచితంగా ఇవ్వని పక్షాన గ్రామ గ్రామాన నిరసన తెలుపుతామని ఆందోళన మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. సంఘటన స్థలానికి చేరుకున్న జంగారెడ్డిగూడెం సీఐ ఎస్ఐలు సిబ్బంది ఏ విధమైన హామీ ఇవ్వకపోవడంతో ఆందోళనకారులు మరింత రెచ్చిపోయారు మీరు రాస్తారోకో ధర్నా చేస్తున్నారు కనుక మీ పైనే తిరిగి కేసులు పెడతామని హెచ్చరించడంతో ఆందోళనకారులు మరింత రెచ్చిపోయారు .ఎన్ని కేసులనే పెట్టుకోండి ప్రాణాల సైతం వదలడానికి సిద్ధంగా ఉన్నామంటూ ముక్తకంఠ ఉంటే హెచ్చరించారు.ఘటన స్థలానికి చేరుకున్న టీడీపి నాయకులు నిరసనకారులతో మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేశారు. ఆందోళనకారులు మాత్రం స్థానిక శాసనసభ్యులు రోషన్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మాకు హామీ ఇస్తే ఆందోళన విరమింప చేస్తామని అన్నారు. దీనితో స్థానిక టిడిపి నాయకులు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సూచనలు మేరకు మీ పైన ఎటువంటి కేసులు ఉండవని ఇసుకను నిర్భయంగా తోలుకెళ్లవచ్చని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు ధర్నాను విరమించారు. పోలీసులు ఇరువైపులా ఉన్న ట్రాఫిక్ ను పునర్దించారు. దీంతో ధర్నాలో ఇరుక్కుపోయిన ప్రయాణికులు వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

# నేషనల్ హైవేస్ కు సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి..

**-నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కు విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజాభూమి , ఏలూరు



ఏలూరు పార్లమెంటు పరిధిలో నేషనల్ హైవేస్ కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కు ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.. ఈ మేరకు దిల్లీ కార్యాలయంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కలిసి నాలుగు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. 216ఎ, 365బీజీ, ఎన్ హెచ్ 16 పై అభివృద్ధి పనులు, సరైన రక్షణ చర్యలు కల్పించాలని కోరారు. లింగగూడెం, కమలాపురం, రాఘవాపురంలో పామాయిల్ రైతులు పండించిన పంట ఉత్పత్తులు తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రోడ్డు నిర్మించాలని విన్నవించారు.చింతలపూడి మండలం లింగగూడెం, కమలాపురం, రాఘవాపురం గ్రామాల రైతులు సరైన అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో పామాయిల్ తోటలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు.. ఖమ్మం నుండి దేవరాపల్లి ఎన్ హెచ్ 365 బీ జీ గ్రీన్‌ఫీల్డ్ హైవే అభివృద్ధి నేపథ్యంలో సిహెచ్ 92o150 నుంచి 93o450 మధ్య ఉన్న పామాయిల్, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రహదారిని నిర్మించాలని రైతుల తరపున ఎంపీ అభ్యర్థించారు. ఏలూరు జిల్లా పరిధిలోని ఖమ్మం-దేవరపల్లి 365 బిజి నేషనల్ హైవే గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ వెంబడి సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని, ప్రతిపాదిత సర్వీస్ రోడ్లు నిర్మించాలననీ ఛైర్మన్ కు వివరించారు. ఖమ్మం-దేవరపల్లి ఎక్స్‌ప్రెస్‌వే, నిర్మాణంలో ఉన్న 4-లేన్ యాక్సెస్-నియంత్రిత హైవే మరియు చింతలపూడి మండలం గురుబట్లగూడెం నుంచి రేచర్ల-గురవాయిగూడెం వరకు సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఏలూరు జిల్లా కొత్తగూడెం, దెందులూరు మండలం సీతంపేటలో 2020-2023 మధ్యకాలంలో రోడ్డు పనులు చేపట్టినా, సరైన రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో, విద్యార్థులు, కూలీలు, 200 గ్రామాల ప్రజలు రహదారి దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని, గత రెండేళ్లలో 10 మంది మృత్యువాత పడగా 40 మంది గాయపడ్డరని సమస్య తీవ్రతను ఛైర్మన్ కు వివరించారు.

గుండుగొలను నుండి కొవ్వూరు రోడ్డు వరకు ఎన్ హెచ్-16లో అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తూ చర్యలు తీసుకోవాలని విన్నవించారు.. సీతంపేట జంక్షన్ వద్ద 4 మీటర్ల ఎత్తు బాక్స్ కల్వర్ట్ లేదా పియుపి, సిపియు నిర్మాణం, గుండుగొలను దేవరపల్లి-కొవ్వూరు సెక్షన్‌లో విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు ఓవర్‌బ్రిడ్జి మధ్య సర్వీస్ రోడ్డు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఛైర్మన్ కు విన్నవించారు.. రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి గుండుగొలను వరకు నిర్మించిన సర్వీస్ రోడ్ల వెంబడి లైటింగ్‌ను మెరుగుపరచాలని, ప్రమాదాలను నివారించడానికి పోలీసు పెట్రోలింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పెంచాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.. ఉంగుటూరు నియోజకవర్గంలోని గుండుగొలను, భీమడోలు, కూరెళ్లగూడెం, పూళ్ల, కైకరం, చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్, సబ్ వేలను నిర్మించాలి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.. బ్లైండ్ స్పాట్ బాధిత గ్రామాల ప్రజలు సర్వీసు రోడ్డుతో కలిగిన ఫ్లై ఓవర్లు నిర్మించాలని, భీమడోలు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని అయ్యప్ప స్వామి గుడి వద్ద ఉన్న పుంతకు మార్చాలని, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ప్రజలు తనకు చేసిన విజ్ఞప్తులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చైర్మన్ కు వివరించారు..

ఏడు బ్లైండ్ స్పాట్ వద్ద ఫ్లై ఓవర్లు లేదా సబ్‌వేల నిర్మాణం కోసం అంచనాలను సిద్ధం చేయడానికి సంబంధిత అధికారులను ఆదేశించాలని ఎంపీ కోరారు.

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# నూతన తహసీల్దార్, ఎంపీడీవోలను కలిసిన జనసైనికులు





ప్రజాభూమి,వి.ఆర్.పురం

ఇటీవల నూతనంగా వచ్చిన తహసీల్దార్‌సరస్వతి, ఎంపీడీవో హనుమంతు శశిభూషణ్ రావు లను స్థానిక జనసేన నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా వారిని వారి కార్యాలయాల వద్ద కలిసి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా జనసైనికులు తాసిల్దార్ కు, ఎంపీడీవోకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయి కృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గిరిజనేతర ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాన్ని చూపుతూ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీలారాణి, మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శులు బాగుల అంజనరావు, పెట్టా నాగేంద్ర, ముంజపు శ్రీరామ్, కెచ్చల పోసిరెడ్డి, ములకాల కిషోర్, యూత్ నాయకులు ముంజపు సాయిరాం, గూటాల సమ్మరాజు, పెడపెట్ల పవన్ కళ్యాణ్, ముత్యాల దుర్గాప్రసాద్, ముత్యాల నవీన్, సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్, ముత్యాల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా

ప్రజాభూమి, వి.ఆర్.పురం




విద్యుత్ స్మార్ట్ మీటర్లతో వినియోగదారుల ఉసురు తీయకండి, స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను ఎన్డీఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మండల సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో భీమవరం సబ్ స్టేషన్ ముందు నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు విద్యుత్ జేఈ రాజకపూర్ కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.



ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ను ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, వరదలకు రైతులు పంట నష్టపోయి ఉన్నారని ప్రజలు ఆర్థికంగా నష్టపోయారని రైతులు ప్రజలపై పెద్ద ఎత్తున భారం పడుతుందని, కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబం పై భారాలను మోపటంపై ఎంతవరకు సబబు అని అన్నారు. ఆదాని, అంబానికి కట్ట బెట్టడాని కే ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఈ కూటమి ప్రభుత్వ తీసుకొచ్చారని, తక్షణమే ఈ స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో రైతులను ప్రజలను కూడగట్టి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యుత్ జైఈ మాట్లాడుతూ మీ సమస్యలను పై అధికారులు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఎంపీపీ కారం లక్ష్మి, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం నాయకులు పంకు.సత్తిబాబు, సోడిమల్లయ్య, కారం.సుందరయ్య, పోడియం. శ్రీరామ్మూర్తి, కె. సత్యనారాయణ, కె.కాంతారావు, జి.లక్ష్మణరావు, సిహెచ్ సుబ్బారావు, ప్రకాష్ రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాలకు దూరంగా, మా పంచాయితీ లోనే మద్యం షాపు పెట్టండి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మా గ్రామ పంచాయితీలో వచ్చిన మద్యం షాపు వేరే చోట పెట్టమని మేము చెప్పలేదని, జన ఆవాసాలకు దూరంగా ఈ పంచాయితీలోనే మద్యం షాపు ఉంచమని తీర్మానం చేయడం జరిగిందని, వడ్డిగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ సోడి నరసమ్మ అన్నారు. శుక్రవారం ఆమె ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ మాకు కేటాయించిన మద్యం షాపు వడ్డీగూడెం పంచాయితీ పరిధిలోనే పెట్టాలని, వేరే పంచాయితీలో పెట్టే ఆలోచన విరమించుకోవాలని సర్పంచ్ సోడి నరసమ్మ కోరారు. పెట్టే షాపు కూడ జనాలకు ప్రజలకు విద్యార్థులకు ఇబ్బందులు కలుగ కుండా యేర్పాటు చేయాలని తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని, అందుకే ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజినీ అన్నారు. జిల్లా కలెక్టర్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ఆదేశాల మేరకు రేఖపల్లి పంచాయితీలో శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టల్స్, రోడ్లపై చెత్తా చెదారాన్ని తొలగించి శ్రమదానం కార్యక్రమంని వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో, సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, పూనం. సరోజిని ఎంపీడీవో, సెక్రటరీ, మాట్లాడుతూ ఈ పంచాయతీలో ప్రతి కార్యాలయంలోను ఎంపీడీవో కార్యాలయం, మినీ గురుకులం బ్యాంకు, ఎంఈఓ ఆఫీస్, మెయిన్ సెంటర్ లోనూ ఎక్కడికి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని, రేఖపల్లిలోను ప్రతి షాపులో చెత్త కుండీ ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ఎక్కడికి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించిన ఎడల కొంతమేర దోమల బారిన పడకుండా వివిధ వ్యాధులు రాకుండా ఉండవచ్చుని, ప్రతి శుక్రవారం మండలంలో జరిగే శ్రమ దాన కార్యక్రమాలు నిర్వహిం చేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పారిశుద్ధ్యం కార్మికులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, సంబంధించిన అధికారులతో కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛ భారత్ తీర్చిదిద్దే విధంగా అందరు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్, అంగన్వాడి సిబ్బంది, పారిశుధ్య కార్మికులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రూ.పది నాణాం చెల్లుబాటులో ఎటువంటి అపోహాలు వద్దు జిల్లా కలెక్టర్ షణ్ముఖం సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ప్రజల్లో పది రూపాయలు (10 ) నాణాం చెల్లుబాటు పై ఉన్న అపోహాలు తొలగించడం కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బి.ఐ) ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ నేతృత్వంలో గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి సమక్షంలో పది రూపాయలు నాణెం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పది రూపాయలు నాణెం సంబంధించి ఏ విధమైన అపోహాలు నమ్మవద్దని, పలు రకాలతో ముద్రితమైన అన్ని పది రూపాయలు నాణెం విధిగా చెల్లుతాయని కలెక్టర్ తెలియజేశారు. 10రూ నాణెం తిరస్కరించడం శిక్షార్హులని యూనియన్ బ్యాంక్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ కలెక్టరేట్ బ్రాంచ్ మేనేజర్ అత్తిలి వెంకట సురేష్ కుమార్, యూనియన్ కరెన్సీ చెస్ట్ మేనేజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆంధ్రా భద్రాద్రి ఆలయ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తా -అనంతపల్లి శ్రీను

ప్రజా భూమి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని నూతనంగా నిర్మితమవుతున్న ఆంధ్రా భద్రాద్రి శ్రీరామ నామ క్షేత్రాన్ని సందర్శించాలని ప్రత్తిపాడు వాస్తవ్యులు,ప్రముఖ వ్యాపారవేత్త అనంతపల్లి శ్రీనుని ఆలయాన్ని సందర్శించాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.వారి ఆహ్వానం మేరకు విచ్చేసిన అనంతపల్లి శ్రీనుని కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించి ఆలయ నిర్మాణ పనుల వివరాలను ఆయనకు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సహకరించాలని కమిటీ సభ్యులు కోరగా ఆయన ఆంధ్రా భద్రాద్రి ఆలయ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.ఇప్పటివరకు ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుపై శిక్షణ

ప్రజా భూమి కిర్లంపూడి




కాకినాడ జిల్లా కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి,గ్రామ వ్యవసాయ సహాయకులకు, గ్రామ ఉద్యాన సహాయకులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాలు ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విచ్చేసిన మండల తహసిల్దారు, ఏవో జోకా అమృత, పౌరసరఫరాల శాఖ ఎఎంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రంలో చేయవలసిన పనులను వివరించి,వాటిని తేమ పరీక్ష చేయు విధానం,నాణ్యతా ప్రమాణాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కిషోర్,సురేష్,మండలంలో ఉన్నగ్రామ వ్యవసాయ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకుని ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకుని నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గొల్లల గుంట జడ్పీ హైస్కూల్ నందు కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అవయవాల్లో అతి ముఖ్యమైనది కన్ను అని కన్ను పరీక్షలు చేయించుకుని కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈరోజు మన ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉచిత ఆపరేషన్ కూడా నిర్వహించి ఉచితంగా కాకినాడ తీసుకెళ్లడం అక్కడ భోజన సదుపాయం కూడా ఓ %దీఎ% ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చినబాబు గొల్లలకుంట గ్రామ కుటమి నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వెండి కిరీటం, వెండి దండ బహుకరించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారి జన్మదిన సందర్భంగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు జనసేన పార్టీ నాయకులు,అనుచరులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ గారు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారితో కేక్ కట్ చేయించారు , ఈ సందర్భంగా వెండి కిరీటం, వెండిదండ, శాలువా తో నెహ్రూ గారి ని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు,ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేడిబోయిన శ్రీను, సూరంపాలెం బాలు,ఎల్లపు దొరబాబు,మాదారపు వీరబాబు,ఉలిసి ఐరాజు,మరిసే రామకృష్ణ,గంధం ప్రభాకర్, కుంచే కోటి,కర్ణాకుల సూరిబాబు,కాయల మణికంత, పాలెం బాబీ, గోకేడ ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు



## ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు

**పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నియోజకవర్గం నుండి 20,000 మంది అభిమానులు తరలివచ్చారు.**

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట రావులమ్మ ఆలయం ఎదురుగా ఉన్న స్థలంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రమణ్యం, చైతన్య రాజు, గన్ని కృష్ణ, నిమ్మకాయల రంగనాథ్, రాజా సూరిబాబు రాజు, రాజోలు మాజీ జడ్పిటిసి సాయిబాబా రాజు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసచార్యులు, సుంకర తిరుమల కుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు 20వేల మంది పైగా విచ్చేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగానే ఎమ్మెల్యే బొకేలు పూలదండలు వద్దని చెప్పడంతో పెన్నులు పుస్తకాలు మొక్కలు తీసుకుని ఎమ్మెల్యేకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు సర్వేయర్ బదిలీతో రైతుల ఇక్కట్లు పెండింగ్ లో రీ సర్వే సవరణ దరఖాస్తులు

### సర్వేయర్ బదిలీ నిలిపివేయాలని రైతుల డిమాండ్

ప్రజాభూమి, గొల్లప్రోలు




రీ సర్వేలో పొరబాట్లు సరిదిద్దే ప్రక్రియ వేగవంతమవుతున్న సమయంలో గొల్లప్రోలు సర్వేయర్ ను వేరే ప్రాంతానికి బదిలీ చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గొల్లప్రోలు పట్టణ పరిధిలోని భూములకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన రీసర్వే లో భూముల విస్తీర్ణం లో హెచ్చు,తగ్గులు నమోదయ్యాయి. సెంటు భూము నుండి కొన్ని ఎకరాల భూమి వరకు తప్పుగా నమోదు కావడంతో రైతులు గగ్గోలు పెట్టారు. తప్పుగా నమోదు అయిన భూమి విస్తీర్ణంతోనే పాస్ బుక్ లు సైతం మంజూరు చేశారు. మొదట్లో ఈ పాస్ బుక్ లు తాత్కాలికమేనని అప్పటి ప్రభుత్వం చెప్పినప్పటికీ రీ సర్వే పాస్ బుక్లనే అధికారులు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. దీనివల్ల రిజిస్ట్రేషన్లకు, పంట రుణాల మంజూరుకు ఇబ్బందులు తప్పడం లేదు. గొల్లప్రోలులో 90 శాతం మంది రైతుల భూమి విస్తీర్ణం తప్పుగా నమోదు కావడంతో రీ సర్వేలో తప్పుల సవరణకు దరఖాస్తు చేసుకుని గత సంవత్సర కాలంగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ రైతులు తిరుగుతూ పడిగాపులు కాసారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రీ సర్వేను రద్దు చేస్తామని పాత రికార్డులనే ప్రామాణికంగా తీసుకుంటామని ప్రకటించడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కూడా రీ సర్వే రికార్డులనే పరిగణలోకి తీసుకోవడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. ఇటీవల సంభవించిన వరదలకు ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టపరిహారం కూడా రీ సర్వేలో నమోదు చేసిన భూమి విస్తీర్ణం ఆధారంగానే మంజూరు చేశారు. దీంతో మరలా రైతులు రీ సర్వేలో తప్పుల సవరణకు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన తహసీల్దారు సత్యనారాయణ చొరవతో రైతులు దరఖాస్తు చేసుకున్నసబ్ డివిజన్, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతున్న పరిష్కారం అవుతున్నాయి. సర్వేయర్ గా పనిచేస్తున్న గీసాల వెంకటేష్ కు ఆయకట్టు భూములపై సమగ్రమైన అవగాహన ఉండడం, ఇప్పటికే క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించడంతో సబ్ డివిజన్ దరఖాస్తులు పరిష్కారం అవుతున్నాయి. రీ సర్వేలో అస్తవ్యస్తంగా మారిన భూముల రికార్డులు సర్వేయర్ ఒక కొలిక్కి తీసుకు వస్తున్న నేపథ్యంలో అకస్మాత్తుగా బదిలీ చేయడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. గొల్లప్రోలు పట్టణమే అయినప్పటికీ సర్వేయర్ లేకపోవడంతో చేబ్రోలు-2 సచివాలయానికి చెందిన వెంకటేష్ ను గొల్లప్రోలు ఇన్ ఛార్జ్ సర్వేయర్ గా నియమించి బాధ్యతలు అప్పగించారు. పెద్ద ఎత్తున దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న సమయంలో భూములపై అవగాహన ఉన్న సర్వేయర్ ను బదిలీ చేసి కొత్త సర్వేయర్ను నియమిస్తే రికార్డులో అవగాహన చేసుకోవ డానికి చాలా సమయం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రీ సర్వేలో తప్పుల సవరణ దరఖాస్తులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత సర్వేయర్ని కొనసాగించాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల జన్మదిన వేడుకలు.... శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సత్యప్రభ

**జగ్గంపేట నియోజకవర్గ ప్రగతి రథసారథి నెహ్రూ: పర్వత సురేష్, వెన్నా శివ.**

ప్రజాభూమి శంఖవరం :





జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలను శుక్రవారం జగ్గంపేటలో ఘనంగా జరిపారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో నియోజకవర్గం నాయ కులు జ్యోతులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతుల దంపతులకు గజమాలవేసి, పుష్ప గుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేయించి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేతలు పర్వత సురేష్, వెన్నా శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, మెట్ట ప్రాంత భగీరథుడుగా జగ్గంపేట నియోజకవర్గ ప్రగతి రథసారధిగా పేరొందారని కొనియాడారు. అనంతరం జ్యోతుల తనయుడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బద్ది రామారావు, కొయ్యా రమణ, సాధనాల లక్ష్మీ బాబు, గాబు కృష్ణ, వెంకటరమణ, గోపాలకృష్ణ, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం -పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పంతం నానాజీ

ప్రజా భూమి కాకినాడ రూరల్



వరుసగా నాలుగవ రోజు ఎన్ డి ఎ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం కాకినాడ రూరల్ మండలం గంగనా పల్లి, చీడిగా, ఇంద్రపాలెం గ్రామాలలో నూతన రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ గారు పాల్గొని శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మీడియాతో మాట్లాడుతూ సంక్షోభంలో కూడా అభివృద్ధి పథంలో కాకినాడ రూరల్ నియోజకవర్గానికి నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా సస్యశ్యామలంగా అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తున్నదని పంతం నానాజీ మీడియాతో చెప్పారు.ఈ కార్యక్రమంలో సంభందిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కలిసిన గిరీష్ వర్మ

పజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తనయుడు గిరీష్ వర్మ ఈరోజువిశాఖపట్నంలో ఎయిర్పోర్టులో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ కి పూల బుకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన గిరీష్ వర్మ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గిరీష్ వర్మను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే నెహ్రూ పుట్టినరోజు వేడుకలు



ప్రజా భూమి గండేపల్లి

జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట రావులమ్మ ఆలయం ఎదురుగా ఉన్న స్థలంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామ ఉప సర్పంచ్ దొమ్మా శ్రీను మరియు వారి అనుచరగణంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉ%శీ%డమంట్ల త్రిమూర్తులు, పిల్లా సత్తిబాబు, నరవ శ్రీనివాస్, వట్టూరి సాయికిరణ్, దొమ్మ రాజు, వల్లభ శెట్టి పెద్దకాపు, అభిమానులు పాల్గొన్నారు.

## స్కూటీ పై పెట్రోల్ పోసి కాల్చివేసిన వ్యక్తి అరెస్టు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ఈరోజు సాయంత్రం పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో, జగ్గయ్య చెరువు, సత్తెమ్మతల్లి గుడి దగ్గరలో, మేడిశెట్టి రామక్రిష్ణ అను ఆసామి తన అన్నయ్య మేడిశెట్టి బాబ్జితో గొడవ పడుతుండగా పసుపులేటి శ్రీనివాసు రావు అను వ్యక్తి అడ్డుకోగా అతడు వాళ్ళ అన్నయ్య కు సపోర్ట్ చేస్తున్నాడనే వుద్దేశ్యం తో మేడిశెట్టి రామక్రిష్ణ సదరు పసుపులేటి శ్రీనివాసు రావు ను చంపాలనే వుద్దేశ్యం తో కత్తితో దాడి చేసి తప్పించుకునేసరికి, శ్రీనివాస్ యొక్క స్కూటీ పై పెట్రోల్ పోసి కాల్చివేసిన సంఘటనపై పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో హత్య యత్నం క్రింద నమోదు అయిన కేసు Cr.No: 217/2024 109, 324(4) బి.ఎన్.ఎస్ నమోదుచేసి కాకినాడ జిల్లా గౌరవ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, విక్రాంత్ పాటిల్ ఆదేశముల మేరకు, ఎస్ డి పి ఓ రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో పిఠాపురం CI జి.శ్రీనివాసు ఎస్సై మణికుమార్ సిబ్బంది అప్పారావు ఏఎస్ఐ రమణ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల కోసం ముమ్మరంగా గాలించి, సదరు కేసులో ముద్దాయిలు అయిన 1. మేడిశెట్టి రామకృష్ణ, తండ్రి అప్పారావు, వయస్సు 43, కులం-శెట్టిబలిజ, జగ్గయ్య చెరువు పిఠాపురం అను వ్యక్తిని ఈరోజు అనగా 18-10-2024 వ తేదిన ఉదయం తన ఇంటి వద్ద అరెస్టు చేసి, తన వద్ద నుండి కత్తి ని సీజ్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పెట్టుతున్నట్లుగా తెలియజేస్తున్నాము.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# తిప్పరాజుపాలెంలో అభివృద్ధి పండుగ!

## పల్లెపండుగ కార్యక్రమంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన.

## కూటమి ప్రభుత్వంతో పల్లెలరుపురేఖలు మారనున్నాయి.



ప్రజాభూమి, రామచంద్రపురం.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామాలను సాకారం చేసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ఉఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నడుం బిగించారని, అందులో భాగంగానే "పల్లె పండుగ" పేరుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టటం జరిగిందని తిప్పి రాజుపాలెం సర్పంచ్, ఉపసర్పంచ్ లు యాళ్ళ మాణిక్యాంబ అంజిబాబు లు అన్నారు. శుక్రవారం కాజులూరు మండలం తిప్పి రాజుపాలెం గ్రామాలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా గ్రామానికి చెందిన శ్రీరాంనగర్ కాలనీ కు 200 మీటర్ల మేర 11 లక్షల రూపాయలు నిదులతో సీసీ రోడ్ నిర్మాణానికి, సర్పంచ్, వార్డ్ సభ్యులు, కూటమి ప్రతినిధులు, సచివాలయం, పంచాయతీ సిబ్బంది, ప్రజలు సమక్షంలో భూమి పూజ చేసారు ఈసంధర్బంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామాలు కనీస అవసరాలకు నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో ఆనాల సత్యనారాయణ , సచివాలయ కార్యదర్శులు ప్రకాష్ రావు, జహంగీర్,కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

# పల్లెల్లో రహదారులకు మహర్దశ!

## మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం.



ప్రజాభూమి, రామచంద్రపురం

గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మాణం తలపెట్టిన సిసి రోడ్లు నిర్మాణంలో మహర్దశపట్టి రూపురేఖలు మార వున్నాయని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు.ఈమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగపంచాయతీ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రామచంద్రపురం మండలం నెలపర్తిపాడు ,బాపనయ్య చెరువు, కె.గంగవరం మండలం,పాణింగపల్లి, సత్య వాడ గ్రామాలలో ఆయన పర్యటించి సిసి రోడ్ల నిర్మాణానికి సత్యం ఆధ్వర్యంలో శంఖు స్థాపనలు నిర్వహించారు.ఈసంర్బంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పంచాయతీలు అభివృద్ధికి నోచుకోలేదని పంచాయితీలకు వచ్చిన నిధులను సైతం రాకుండా చేయడంతో ఎటువంటి అభివృద్ధి పనులు జరుగలేదని కూటమి ప్రభుత్వం పల్లెల అఅభివృద్ధిపై దృష్టి పెట్టడం జరిగిందని చెప్పారు.అందులోబాగంగానే ఈకార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమాలలో మండల, గ్రామాల ప్రభుత్వ అధికారులు, స్థానిక కూటమి నాయకులు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో హత్య అధ్యాయం చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండలంలో16-10-2024 వ తేదీ రాత్రి ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూలపేట గ్రామంలో ప్రకాష్ నగర్ లో కొత్తగా ఏర్పాటు చేసుకున్న నంది బొమ్మ వద్ద ఆవాల మణికంఠ అనే వ్యక్తి వచ్చి గొడవ చేస్తుండగా అక్కడ ఉన్న పెద్దలు వద్దని వారించి అక్కడ నుంచి పంపేసిన తర్వాత ఆవాల మణికంఠ అతని తండ్రి వచ్చి మేడిపోయిన తాతీలు అనే వ్యక్తిని వెనకనుంచి వచ్చి తన్ని, తనతో తెచ్చుకున్న చాకుతో చంపాలని ఉద్దేశంతో పొడిచి అక్కడ నుండి పారిపోయినారు. దీనిపై పోలీస్ స్టేషన్లో హత్య యత్నం క్రింద Cr.No: 153/2024 u/s 109 r/w 3(5) బి ఎన్ ఎస్ నమోదు చేసి కాకినాడ జిల్లా గౌరవ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశముల మేరకు, ఎస్ డి పి ఓ శ్రీ రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో పిఠాపురం CI జి.శ్రీనివాసు. ఎస్సై వెంకటేష్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల కోసం ముమ్మరంగా గాలించి, సదరు కేసులో ముద్దాయి అయిన 1. ఆవాల మణికంఠ, తండ్రి లోవరాజు, వయస్సు 22, కులం-యాదవ, మూలపేట, ఉప్పాడ కొత్తపల్లి మండలం అను వ్యక్తిని ఈరోజు అనగా 18-10-2024 వ తేదిన ఉదయం తన ఇంటి వద్ద అరెస్టు చేసి, తన వద్ద నుండి కత్తిని సీజ్ చేసి రిమాండ్ నిమిత్తంపిఠాపురం కోర్టులో హాజరు పెట్టుతున్నట్లుగా తెలియజేస్తున్నాము.

# పేదలకు సహాయ పడాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



పుట్టినరోజు వేడుకలు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ పేరిట పేదలకు సహాయం అందించాలని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ పుట్టినరోజు సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదల సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ బత్తుల సూర్యప్రసాద్ మండపాక వీర వెంకట సత్యనారాయణ మండపాక నాగబాబు ఏర్పరచిన కేకు కట్ చేసి చెరుకూరి సాయిరాం వర్మ కటౌట్ తో భారీ ర్యాలీతో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పరిచిన అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ వద్ద చెరుకూరి సాయిరాం వర్మ జన్మదిన పురస్కరించుకుని పేదలకు 5 కేజీల రైస్ బేగ్స్,మహిళలకు చీరలు పంపిణీ జరిగింది అనంతరం అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో భారీ ఎత్తున అన్నదానం జరిగింది ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ చెరుకూరి సాయిరాం వర్మకి రాష్ట్ర కమిటీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చెరుకూరి సాయిరాం వర్మ గత 2014 నుంచి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలకు అండగా ఉంటూ ప్రజాసేవ తన సేవగా పేద ప్రజలకు అండగా ఉంటూ సంత లాభం కొంత మానుకుని పరులకు స్వార్పడాలని నివాదంతో ఎప్పుడు సేవా కార్యక్రమాలతో ముందుండే వ్యక్తిని అన్నారు ఈ కార్యక్రమంలో అడపా జగదీష్ యూత్ బత్తుల సూర్య ప్రసాద్ యూత్ చెరుకూరి సాయిరాం వర్మ ఫాలోవర్స్ సభ్యులు రబ్బాని టిడిపి కార్యకర్తలు మహిళా మణులు పాల్గొన్నారు.

# ఇసుక స్టాక్ ఫుల్ - బుకింగ్ నిల్ : ఇసుక అందుబాటులోకి తెచ్చి నిర్మాణ రంగం ప్రతిష్టంభన తొలగించాలి

## నిర్మాణ రంగ కార్మికులకు ఉపాధి కల్పించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వర రావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఇసుక అందుబాటులోకి తెచ్చి నిర్మాణ రంగం ప్రతిష్టంభన తొలగించాలి, నిర్మాణ రంగ కార్మికులకు ఉపాధి కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. స్థానిక శ్యామల సెంటర్ లో శుక్రవారం సిపిఎం పార్టీ తూర్పుగోదావరి జిల్లా కమిటీ సమావేశంకు హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరై మాట్లాడారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్ బాబు అధ్యక్షత వహించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ తీసుకువచ్చి ఉచిత ఇసుక అందిస్తామని ఎన్నికల హామీ ఇచ్చింది. కానీ అందికారంలోకి నాలుగు నెలలు ముగిసిన నేటికీ ఉచిత ఇసుక కాదుకదా డబ్బులకు కూడా మార్కెట్ లో ఇసుక అందుబాటులో లేకుండా చేసారని విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లాలో బోట్స్ మన్ సొసైటీలకు, ఓపెన్ రీచ్ లకు అనుమతులు ఇచ్చాము ఈ నెల అక్టోబర్ 16 నుండి ఆన్లైన్ లో బుకింగ్ అందుబాటులో ఉంటుంది అని జిల్లా కలెక్టర్ ప్రకటన ఆచరణకు పొంతన లేదని అన్నారు. రీచ్ లో ఇసుక గుట్టలు ఉన్న ఆన్లైన్, ఆఫ్లైన్ లో బుకింగ్ కోసం వెళ్లిన వారికీ ఇసుక అమ్మకాలు జరపకుండా ఇసుక కొనుగోలు దారులకు నో స్టాక్ బోర్డు ల వల్ల కష్టాలు తప్పడం లేదని తెలిపారు. గతంలో బోట్స్ మెన్ సొసైటీలకు ఇవ్వవలసిన బకాయలు కూడా పెద్ద యేతున్న ఉండడం వల్ల సొసైటీ లు కూలీలకు లక్షల్లో బకాయిలు, పెట్టుబడులు పెట్టి ఎదురుచూస్తున్నారని వివరించారు. ఫలితంగా నిర్మాణ రంగం కుంటుపడి పనులు స్తంభించాయని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు పనులు లేక పస్తులు ఉండలసిన దారుణమైన దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం హామీని నిలబెట్టుకుని ఇసుక లభ్యం అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, బి.పవన్, మూర్తి, తులసి, రాణి, రాజా తదితరులు పాల్గున్నారు.

# అంగన్వాడి సెంటర్లో మునగాకు పై అవగాహన.

ప్రజా భూమి గండేపల్లి



మండల కేంద్రమైన గండేపల్లి లో అంగన్వాడి సెంటర్ లో గర్భిణీలు మరియు బాలింతలు ఆరవ నెల నుండి మూడు సంవత్సరాల్లోపు తల్లులుకు మునగాకు పై అవగాహన మునగాకు ఈ విధంగా పనిచేస్తుంది దాని ప్రాముఖ్యత మరియు మునగాకున మనము ఏవిధంగా తయారు చేసుకుని తినాలి అనేది తయారుచేసి చూపించారు. రాబోయే భవిష్యత్తు తరాలకు ఎదుగుదలకు, కంటి చూపు మెరుగవుతుందని, విటమిన్ ఏ లోపం రాకుండా ఉంటుందని ప్రత్యక్షంగా తయారుచేసి చూపించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఏ నాగరత్నం అంగన్వాడి కార్యకర్తలు పిల్లల తల్లిలు పాల్గొన్నారు

# కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ సంబందించిన సమస్యలు సత్వారమే పరిష్కరించండి.....

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



జాతీయ రహదారి 216, మరియు కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ఏర్పాటు మూలంగా ఉత్పన్నమైన క్లెయిమ్స్ అభ్యంతరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి దశల వారీగా పరిష్కరించు కుంటూ పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ నందు జాతీయ రహదారులు రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి జాతీయ రహదారి రైల్వే లైన్ అలైన్మెంట్ సమస్యలపై సంప్రదింపులు, భూసేకరణ స్థితిగతులు, సర్వే నివేదికలు, మ్యాపులు అలైన్మెంట్ అభ్యంతరాలపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు రోడ్డు మార్గాలు ఆలైన్మెంట్లో భూములు గృహాలు కోల్పో యిన నిర్వాసితులు అభ్యం తరాలను సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తూ పురోగతి సాధించాలని సూచించారు అభ్యంతరాలు పరిష్కారానికి గడువులు విధిస్తూ అధికారులకు తగు సూచనలు చేశారు. సర్వే నెంబర్లు వారిగా రిజిస్ట్రేషన్ విలువలను గణించాలని అదేవిధంగా అలైన్మెంట్లో ఉన్న నిర్మాణాల విలువ లను రహదారులు భవనాలశాఖ ఇంజనీర్ల తో గణించాలని ఉద్యాన చెట్లను ఉద్యాన శాఖ అధికారులద్వారా విలు వలు గణించి నష్టపరి హారాల ను చెల్లించాలని ఆదేశించా రు. శివకోడు వద్ద లాకులు దెబ్బతినకుండా అలైన్మెంట్ ను మార్పులు చేయాలని సూచించారు అదేవిధంగా గెద్దాడ వద్ద బరియల్ గ్రౌండ్ కు ప్రహరీ గోడ, అప్రోచ్ రోడ్డుకు అంచనాలు రూపొం దించాలన్నారు. కోటిపల్లి - నరసాపు రం రైల్వే లైన్ కు సంబంధించి కోటిపల్లి- భట్నవిల్లి వరకు అవార్డు పాస్ అయిందని భూములను రైల్వే శాఖకు స్వాధీన పరచాలని ఆదేశించారు అదేవిధంగా అయినవిల్లి వద్ద 13 కిలో మీటర్లు రైల్వే లైన్ స్థలాలను రైల్వే శాఖకు స్వాధీన పరి చేందుకు చర్యలు చేపట్టా లన్నారు. భట్నవిల్లి- పేరూరు రైలు మార్గానికి సరిహద్దులు రైల్వే ఇంజనీర్లు సర్వేయర్ల సహకారంతో ఏర్పాటు చేయా లని, గుడిమెల్లంకలలో రైలు మార్గం ఏర్పాటుకు భూసే కరణ ప్రారంభించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయిం ట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి, ఆర్డీవోలు కే మాధవి, శ్రీకర్, ఖతీబ్ కౌసర్ భానో, జాతీయ రహదారులు పీడీ సాయి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ గాజువాక సమత ఆధ్వర్యంలో హై స్పీడ్ కమర్షియల్ కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజా భూమి గాజువాక




72వ వార్డు సమతా నగర్ లో రోటరీ క్లబ్ ఆఫ్ గాజువాక సమత లో 14 రోజులు కుట్టు మిషన్ ట్రైనింగ్ అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 10 హై స్పీడ్ కమర్షియల్ కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రీవియస్ గవర్నర్ ఆర్ వి సుబ్బారావు విచ్చేశారు. సుమారు 30,000 రూపాయల విలువ గల హై స్పీడ్ మిషన్లను కోల్ ఇండియా లిమిటెడ్ యొక్క సి ఎస్ ఆర్ ప్రాజెక్ట్ ఉదారణంగా స్పాన్సర్ చేసింది. సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా ఎంతోమందికి సేవ చేయడం అడవారికి అందరికీ ఉపాధి కల్పించడం చాలా ఆనందంగా ఉందని మరియు వీళ్ళందరూ వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడాడలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి కోల్ ఇండియా తరపున కృష్ణా రెడ్డి అలాగే రోటరీ క్లబ్ సెక్రెటరీ సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్టర్ రాజు క్లబ్ సభ్యులు లక్ష్మణ్ రావు, హిమంత్, రామకృష్ణ , గౌరీ, భార్గవ్, క్రిష్ణరావు, సత్యవేణి, జోష్ణ, సైలజ యోగా సభ్యులు పాల్గొన్నారు.




# మంత్రి లోకేష్ ఫోటో ఫ్లెక్సీ చించివేత

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

మంత్రి లోకేష్ నిర్వహించిన ప్రజాదర్బార్లో తన భూమి సమస్య పరిష్కారమైందంటూ అందుకు కృతజ్ఞతను తెలియజేస్తూ కాకినాడ నగరంలోని చలికి వీరేంద్ర అనే వ్యక్తి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం తెల్లవారుజాము దాటిన తర్వాత చించి వేశారు. ప్రభుత్వ ఐటిఐ వెనుకనున్న ఈ భూమిపై పలువురు నకిలీ దస్త్రాలు సృష్టించి కాజేయాలని ప్రయత్నించారని ఆ విషయాన్ని మంత్రి లోకేష్ నిర్వహించిన ప్రజాదర్బార్లో వివరించి తన భూమికి సంబంధించిన పత్రాలను అందించానని వీరేంద్ర చెప్పారు. దీంతో ఆ దర్బార్లో తన భూమి సమస్య పరిష్కారమై తన ఆధీనంలోకి వచ్చిందంటూ లోకేష్ కోసం కృతజ్ఞతగా ఈ ఫ్లెక్సీని వీరేంద్ర ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీని చించివేసిన వారిపై చర్యలు చేపట్టాలని వీరేంద్ర కోరుతున్నారు. ప్రభుత్వం అధికారంలో ఉండి కీలక పాత్ర పోషిస్తున్న లోకేష్ ఫోటోతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించి వేయడం పట్ల వీరేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# పెద్దమట్టపల్లిలో ప్రారంభమైన ఏడవ సి.పి.యం శాఖా మహాసభ



ప్రజాభూమి, వి.ఆర్.పురం

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం శాఖా మహాసభలు గురువారం పెద్దమ్మటపల్లి గ్రామంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి, ముందుగా ఆ గ్రామంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరికి నివాళులర్పించి గ్రామంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి, పెద్ద మట్టపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల కార్యదర్శి సోయం చిన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న గిరిజనులు బతుకులు మారట్లేదు అని, రహదారులు లేక నాన ఇబ్బందులు పడుతున్నారని, పెద్దమట్టపల్లి నుండి బూరుగువాడ వరకు బీటీ రోడ్డు నిర్మించాలని, ప్రజలు మండలానికి రావాలంటే ఇబ్బంది పడాల్సి వస్తుందని, రాత్రి వేళలో ఆసుపత్రులకు వెళ్లాలంటే వాహనాలు వెళ్లే పరిస్థితి లేదని, ఈ రోడ్డు వేయటం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని, తక్షణమే ఈ రోడ్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని, కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డు మంజూరు చేయాలని, తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించు కోవట్లేదని, తక్షణమే వారికి పట్టాలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న తుని ఆకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా కారం సత్తిబాబు రెండోసారి శాఖ కార్యదర్శిగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో వేట్టి లక్ష్మి, పూనం. జయమ్మ, మీడియం.సీతయ్య, బడిషా నాగేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతులను తిరస్కరించాలి



ప్రజాభూమి, వి.ఆర్.పురం

గ్రామం మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటు చేయుటకు అనుమతులను తిరస్కరించాలని, రేఖపల్లి గ్రామస్తులు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సరస్వతికి సమస్యలతో కూడిన వినితి పత్రాన్ని అందించారు. గ్రామస్తులు తహశీల్దార్ తో మాట్లాడుతూ మద్యం దుకాణం గ్రామ మధ్యలో ఉండటం వలన అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, మద్యం దుకాణం దగ్గరలోనే సాయిబాబా దేవాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, ఏపీ జీబీ బ్యాంకు కార్యాలయం వంటివి ఉన్నాయని, అట్టి సేవలను సద్వినియోగం చేసుకోటానికి వచ్చిన గ్రామ ప్రజలకు మారుమూల గ్రామ ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని వారు పేర్కొన్నారు. గుడికి వచ్చిన భక్తులకు, ఆస్పత్రికి వచ్చిన రోగులకు, బ్యాంకు కు వచ్చిన వినియోగదారులకు పలు రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని మండల తహసిల్దార్ కి గ్రామస్తులు తెలియ జేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కార దిశగా ముందుకు అడుగులు వేస్తామని గ్రామస్తులకు తెలిపారు.

# రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలో పల్లవికి ద్వితీయ స్థానం

ప్రజా భూమి పెద్దాపురం



గుంటూరు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో బి.ఆర్ స్టేడియంలో ఉన్న జిమ్నాస్టిక్స్ హాలులో ఈనెల 17 , 18 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ ఛాంపియన్షిప్-2024 పోటీల్లో పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నం కు చెందిన మన్యం పల్లవి ద్వితీయ స్థానం సాధించింది. అండర్-10 విభాగంలో ఫ్లోర్, భీమ్ రెండు విభాగాల్లో పాల్గొన్న పల్లవి రెండింటిలోనూ ద్వితీయ స్థానం సాధించడం విశేషం

## ఒంటిమిట్ట వాసి పసుపులేటి కి ఆంధ్ర రత్న గౌరవం

### పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆంధ్రప్రదేశ్ కల్చరల్ అవేర్నెస్ సొసైటీ అర్పిత సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యములో జరుగనున్న 24 వ ఆత్మీయ పురస్కారాల ప్రధానోత్సవములో వై ఎస్ ఆర్ కడప జిల్లా ధార్మిక సంస్థల పరిరక్షణ సమితి అధ్యక్షుడు,ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్‌కి ఆహ్వానం అందింది విఐపి విభాగము క్రింద ఆంధ్రరత్న గౌరవ పురస్కారం ఇవ్వనున్నారు. విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రెస్ క్లబ్ నందు 21/10/2024 న ఈ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమంలో టి టి డి మాజీ జె ఈ ఓ రిటైర్డ్ ఐ ఏ ఎస్ అధికారి బి. లక్ష్మి కాంతం ముఖ్య అతిధిగా పాల్గొంటారు. వివిధ రంగాలలో ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన వారికి ఆంధ్ర రత్న పేరుతో సత్కారాలు ఉంటాయని నిర్వాహకులు విజయకుమార్ ఆహ్వాన పత్రములో తెలియచేశారు. వి ఐ పి విభాగము క్రింద రెండు పురస్కారలు మాత్రమే ఉండగా అందులో ఒకటి విశాఖపట్నం కు చెందిన అరుణ్ కుమార్ కు మరొకటి డాక్టర్ శంకర్ కు రావడము విశేషము.డాక్టర్ శంకర్ పాఠశాల నుంచి విశ్వావిద్యాలయ స్థాయి విద్యార్థులకు రాయలసీమ వ్యాప్తంగా వ్యక్తిత్వ వికాసము నైపుణ్యము నాయకత్వ లక్షణాలు జాతీయ సమైక్యత గురించి ప్రేరణ ఉపన్యాసాలు ఇవ్వడము వలన ఈ పురస్కారము అందింది. ఇతను గతములో ఆసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ మరియు రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి దైవిక రంగమందు డాక్టరేట్ ,న్యూఢిల్లీ కళా నిలయం వారిచే స్వర్ణ నంది, తిరుపతి సంస్కృత విశ్వ విద్యాలయమందు సనాతన ధర్మ సారధి బిరుదు కూడా పొందివున్నారు.తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ నందు కూడా శంకర్ పేరు నమోదు అయినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు

### గ్రామసభ ఆమోదంతోనే పనులు చేపట్టాలి ఎంపీడీవో సోమశేఖర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ లపై అవగాహన ఉండాలని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి స్మరించుకున్నారు అనంతరం మండల కేంద్రమైన ఒంటిమిట్ట అభివృద్ధి కార్యాలయం సభా భవనంలో శుక్రవారం ఎంపీడీవో బి, సోమశేఖర్, ఈవోపీఆర్డి కె ఆర్ ఎం ప్రసాద్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులకు గ్రామాల అభివృద్ధి పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు గ్రామపంచాయతీలో మీకున్న అధికారాలు ఏమిటో ముఖ్యంగా తెలుసుకోవాలని ప్రజల చేత ఎన్నుకోబడ్డ మీరు మీ విధి నిర్వహణ కర్తవ్యం ఏమిటో తెలుసుకోవాలని శిక్షణ కార్యక్రమాలు శుక్ర,శనివారాల్లో జరుగుతాయని ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీలపై అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు జరిగేటప్పుడు గ్రామసభ ఆమోదం తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సుధాకర్, మల్లికార్జున, శివకుమార్, జీవన్ కృప, చంద్ర, భావన, గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, కొండమాచపల్లి సర్పంచ్ శివ నారాయణ, డీలర్ మురళి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తిస్తాం, గౌరవిస్తాం ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమిప్రభుత్వం విఫలమైందని,2027 లో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి నాయకుడు ,కార్యకర్త కష్టపడి పని చేయాలని,పనిచేసిన వారిని గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నివాస ప్రాంగణంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాలుగు నెలలోనే ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఛీకొడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫల మైందన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలు ఇచ్చారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ప్రజలకు ఉచిత ఇసుక ఇస్తానని చెప్పి అధికా రంలోకి చంద్రబాబు ఉచిత ఇసుక ఎక్కడ ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు.నాణ్యమైన మందు తక్కు వ ధరకే ఇస్తామని చెప్పి ఎక్కడ ధరలు తగ్గించారని ఆయన ప్రశ్నించారు. జమిలి ఎన్నికలు జరిగితే కూటమి ప్రభుత్వం కొట్టుకపోవడం ఖాయమన్నారు. నాలుగు నెలలకే కూటమి ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జేసియస్ ఇంచార్జ్ పార్లపల్లి కిషోర్, చలపతి, పద్మనాభ రెడ్డి, తదితరు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల



దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు దుకాణదారులకు సూచించారు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన ట్రాఫిక్ సిఐ హాజీవలి, ఎస్సై నారాయణ లతో కలిసి బంగారు వ్యాపారస్తు లకు సీసీ కెమెరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రతి దుకాణం దారుడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే ఏదైనా సంఘటన జరిగిన, అనుమానా స్పద వ్యక్తులు సంచరిస్తున్న గుర్తించవచ్చున్నారు. కావున దుకాణదారులు తప్పనిసరిగా సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు,పోలీసులు పాల్గొన్నారు.

## లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ళ:



పోరుమామిళ్ల పట్టణంలోని లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పోరుమామిళ్ల టౌన్ లోని లాడ్జిల ఓనర్లతో పోరుమామిళ్ల సర్కిల్ ఆఫీస్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాడ్జిలలో దిగే వారి యొక్క పూర్తి వివరాలు సేకరించాలని, లాడ్జిల వద్ద సీసీ కెమెరాలు కలిగి ఉండాలని, లాడ్జిలో జూదం, వ్యభిచారం, మద్యపానం లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదని వారికి తెలియజేశారు. ఎక్కడైనా తప్పు జరిగితే కఠిన చర్యలు తప్ప ఉన్నారు.

## ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ప్రజాప్రతినిధులు

### సమయపాలన పాటించని డాక్టర్లపై అసంతృప్తి వ్యక్త పరిచిన వైస్ ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రిని శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించిన పోరుమామిళ్ల మండలం వైస్ ఎంపీపీ సి. భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆసుపత్రి డాక్టర్ల పనితీరు సిబ్బంది పనితీరు ఆసుపత్రి సమస్యల పై స్వయంగా రికార్డులను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తపరి చారు. అనంతరం సూపర్నెంట్ డాక్టర్ వెంకట నాగేంద్రను మిగిలిన డాక్టర్ల సిబ్బందిపై వివరణ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పోరుమామిళ్ల 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రి గా ఏర్పాటు చేయడమైనదని అందుకు కావలసిన వసతులను డాక్టర్లను, సిబ్బందిని నియమించినప్పటికీ డాక్టర్ల కొరత సిబ్బంది కొరత సమస్య ప్రధానంగా ఉందని అన్నారు. 14 మంది డాక్టర్లు ఉండాల్సిన ఆసుపత్రికి ప్రస్తుతం నలుగురు ఐదు డాక్టర్లే ఉండడం ఆ డాక్టర్లలో కొందరు సమయపాలన పాటించ కుండా వారికి నచ్చిన టైంలో వచ్చి వెళుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీలత, గైనిక్ డాక్టర్ పవిత్ర లాంగ్ లివ్ పెట్టి వెళ్లారని డాక్టర్ శివకృష్ణ డిప్యూటేషన్ గడువు అక్టోబర్ 14 తేదీకి ముగియడంతో ఆయన ప్లేసులో ఎవరు రాలేదని ప్రధానంగా జనరల్ మెడిసిన్ డాక్టర్, మత్తు డాక్టర్, జనరల్ సర్జన్ డాక్టర్ వేకెన్సీ ఉన్నాయని త్వరగా వేకెన్సీని భర్తీ చేయాలని అలాగే 12 మంది నర్సులు ట్రాన్స్ఫర్ అయినా ఇప్పటివరకు వారి ప్లేసులో కొత్తవారిని నియమించలేదని పేర్కొన్నారు. డెంటల్ ఎక్స్ రే ఉన్నప్పటికీ సిఆర్ అలాట్ చేయలేదని వాటిని వెంటనే అలాట్మెంట్ చేయాలని అలాగే ఎమర్జెన్సీ కేసులకు జనరేటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతిరోజు 300 మంది పైగా పోరుమామిళ్ల మండలం తదితర మండలాల చుట్టుపక్కల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి ఉదయం నుండి బారులు తీస్తున్నారని అందుకు సరిపడా డాక్టర్లు లేకపోవడంవల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలియజేశారు. ఉదయం 9 గంటల నుండి 10. 20 వరకు ఆసుపత్రిలో ప్రజా ప్రతినిధులు అయిన మేము విజిట్ చేసిన ఇఎన్టి డాక్టర్, డెంటిస్ట్ డాక్టర్లు మాత్రమే ఉన్నారని మిగిలిన డాక్టర్లు సమయపాలన పాటించకపోవడంతో అసంతృప్తి వ్యక్తపరిచారు.

## చెరువును తలపిస్తున్న పోరుమామిళ్ల రోడ్లు గుంతలతో ప్రజల అవస్థలు : సిపిఐ





ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి వెళ్లే ప్రధాన హైవే పోరుమామిళ్ల రోడ్డుపై చెరువులను తలపిస్తున్న రోడ్లు గుంతలతో ప్రయాణికుల ఇక్కట్లు ప్రజల ప్రాణాలతో ఆర్ అండ్ బి అధికారులు చెలగాటం ఆడొద్దని సిపిఐ బద్వేల్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, కేశవ, చెన్నయ్యలు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ కడప జాతీయ రహదారిలో పోరుమామిళ్ళ పట్టణం మొదలుకొని బూరగమానుపల్లి వరకు అడుక్కోమొకాటి గుంతలు ఉండటం వలన ప్రయాణికులకు ప్రత్యక్షంగా నరకాన్ని చూపి స్తోందన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ పట్టణంనుండి బూరగమానుపల్లి వరకు రోడ్లను పరిశీలించమన్నారు. ముస్లివాళ్ళు, పిల్లలు ఇబ్బందులు అన్నిఇన్ని కావన్నారు. గర్భిణీ స్త్రీలు రోడ్లపైనే ప్రసవించే పరిస్థితి నెలకొందన్నారు. ఇవన్నీ చూస్తున్న ఆర్ అండ్ బి అధికారుల తమకు ఏమీ పట్టనట్లు ఉండడం సిగ్గుచేటని వారిపై మండిపడ్డారు. ప్రతిరోజు విజయవాడ రాజధాని అమరావతికి వెళ్లే దారి కావడంతో ప్రతినిత్యం వేల వాహనాలు వెళ్తుంటాయి. అలాంటిది రోడ్డు అధ్వానంగా మారి ప్రయాణికులకు నరకం చూపిస్తున్న రోడ్డును పట్టించుకోకుండా గాలికి వదిలివే యటం ఏమిటని వారుప్రశ్నించారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారినా అధికారులలో మాత్రం నిర్లక్ష్యం మారలేదని అందుకే రోడ్లదుస్థితి దయనీయంగా మారిందన్నారు. 25కొట్లతో పోరుమామిళ్ల రోడ్డు నిర్మాణము మొదలు పెట్టి అరకొరగా ఇష్టమొచ్చినట్లు త్రవ్వి పడేసి, ఏమి తెలియనట్లు కాంట్రా క్టర్లు ఇంట్లో కూర్చున్నారని మండి పడ్డారు. రోడ్లభవనాల శాఖా ధికారు లు రాజకీయనాయకులు ఇచ్చేకమీ షన్లుతో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారన్నారు. చినుకుపడితేచాలు రోడ్లు చేపలచెరువులుగా మారుతు న్నాయన్నారు. గుంతల్లో ప్రయాణి కులు నడుస్తూ కింద పడడం కాళ్లు చేతులు విరగడం ఆసుపత్రిలో బెడ్ల పైకి చేరడం ఆనవాయితీగావస్తోంద న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు.

## జగన్ జాడల్లోనే బాబు, మోడీ సర్కార్కు మద్దతు నడుస్తోంది.

### డిసెంబర్ 14,15, సీపీఎం కడప జిల్లా 12వ మహాసభలు జయప్రదం చేయండి.

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.

ప్రజాభూమి పులివెందుల టౌన్



సిపిఎం కడప జిల్లా 12వ మహాసభలు, కడప నగరంలో డిసెంబర్ 14, 15, శని, ఆదివారం నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొన్న జరిగిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో, నరేంద్ర మోడీ బిజెపి తన సొంత బలాన్ని పూర్తిగా కోల్పోయిందని, మిత్రపక్షాలైన టిడిపి, జేడీయు, బాబు, నితీష్ లపై ఆధారపడి నేడు ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తోందని గుర్తు చేశారు. బిజెపి ఫాసిస్ట్ విధానాలకు నాడు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి అండగా నిలిస్తే, నేడు చంద్రబాబు నాయుడు బాసటగా ఉన్నారని ఎద్దేవ చేశారు. సొంత ప్రయోజనాల కోసం జగన్ జాడల్లోనే, బాబు మోడీ సర్కార్కు మద్దతు నడుస్తోందని విమర్శించారు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మానసిక అభివృద్ధిని, పురోగతిని, తిరోగమనం వైపు మళ్ళించాలని చూస్తే ప్రజలు ఎప్పటికీ అటువంటి వారిని క్షమించరని హెచ్చరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం, కడప జిల్లా 12వ మహాసభలు, కడప నగరంలో 2024 డిసెంబర్ 14, 15, తేదీలలో శని, ఆదివారాల నందు నిర్వహిస్తున్నామని, మొదటి రోజు ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తామని, సిపిఎం జాతీయ రాష్ట్ర నాయకత్వం కడప బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. రెండవ రోజు ప్రతినిధుల మహాసభ"ల్లో కడప జిల్లా సమగ్ర అభివృద్ధి పై, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, పారిశ్రామిక అభివృద్ధి కొరకు, వ్యవసాయ సంక్షోభం నుండి రైతాంగాన్ని వెలుపలకు తెచ్చే చర్యలపై, కార్మిక వర్గం పనికి తగ్గ వేతనం కొరకు, విద్యార్థి, యువకుల ఉపాధి అవకాశాల అభివృద్ధికి, మహిళల స్వేచ్ఛ, భద్రత ప్రగతి కొరకు, మైనార్టీల రక్షణలకు సబ్ కమిటీలు వేసి చర్చించి తీర్మానాలుచేసి భవిష్యత్తు మూడు సంవత్సరాలు ఉద్యమాల, పోరాటాల, కార్యక్రమాలు, రూపొందిస్తామని వారు తెలిపారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్. సుబ్బమ్మ, ఏ.రామ్మోహన్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిస్లెక్సియా ఫర్ వాక్ పై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె



డిస్లెక్సియా మాస ఉత్సవం సందర్భంగా డిస్లెక్సియా ఫర్ వాక్ అనే అవగాహన కార్యక్రమం భవితా కేంద్రం వేంపల్లి నందు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ 1.జాఫర్ సాదిక్ , ఎంఈఓ 2. స్టాలిన్ ఐజాక్ పాల్గొన్నారు. నిర్దిష్ట అభ్యసన వైకల్యం అనేది పెద్ద సమస్య కాదని అలాంటి పిల్లల్ని గుర్తించి సకాలంలో ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇస్తే వారు కూడా సామాన్య విద్యార్థులతో పాటు చదువులో రాణిస్తారని ఎంఈఓ 1 అన్నారు. ఈ నెల 14 నుంచి 19 వరకు నిర్దిష్ట అభ్యసన వైకల్యం మీద నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మెయిన్ స్కూల్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు భవిత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు కలిసి ర్యాలీని ప్రారంభించారు. డిస్లెక్సియా అనేది ప్రత్యేకమైన నేర్చుకునే లోపం. ఇది ప్రధానంగా చదవడం రాయడం అంటే నైపుణ్యాల పై ప్రభావం చూపిస్తుందని ఎంఈఓ 2 అన్నారు. వీరికి ప్రత్యేక శిక్షణ ద్వారా వీరిలోని అడ్డంకులను అధిగమించవచ్చునన్నారు. మిగిలిన విద్యార్థులు లాగే వీరికి కూడా స్కాలర్షిప్స్ అలవెన్స్ తో పాటు పదవ తరగతి పరీక్షలలో మార్కుల మినహాయింపు కూడా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఐఈఆర్టి లు యశోద, సుజాత, ఎంపీపీస్ హెచ్ఎం రాజేశ్వరి, సుకన్య, ఉమామహేశ్వరి, పాఠశాల సిబ్బంది, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సామాన్యుడికి అధికారులకు మధ్య వారధి



ప్రజాభూమి, పులివెందుల

సమాచార హక్కు చట్టం సామాన్యుడికి అధికారు లకు మధ్య వారధిగా పనిచేస్తుందని మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి అన్నారు.శుక్రవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగా పురం సచివాలయంలో ఆమె సమాచార హక్కు 2005 చట్టంపై రైతులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా సరే రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ కింద సమాచారం అడిగినప్పుడు అధికారులు 30 రోజుల గడువు లోపల సమాచారం అందిస్తారన్నారు.సమాచారం ఇవ్వని అధికారులపై ఫిర్యాదు చేయవచ్చని ఆమె తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్యుడికి అధికారుల మధ్య వార ధిగా పనిచేస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ సిబ్బంది,సచివాలయ ఉద్యోగు లు, రైతులు పాల్గొన్నారు.

## మాదిగలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో మాదిగల పై దాడి చేసిన సంఘటన,ఈ దాడిని మాదిగ దండోరా ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోళ్ల భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి అల్లూరి రమణ, పులివెందుల తాలూకా ఇన్చార్జి గంగరాజు, పులి వెందుల తాలూకా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బోనం గంగాధర్, పులివెందుల తాలూకా ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు బోనాల గోపాల్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బలపనూరులోని ముమ్మే భార్గవ కుటుంబ సభ్యులను వారి నివాసానికి వెళ్లి శుక్రవారం పరామర్శించడం జరిగిందన్నారు.దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతకుముందుగా పులివెందుల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ కార్యక్రమంలోపులివెందుల తాలూకా ఉపాధ్యక్షులు లింగాల రవి,పులివెందుల తాలూకా ప్రధాన కార్యదర్శి సాకే రామచంద్ర, పులివెందుల మండల కార్యదర్శి చక్రపాణి,ఖాదర్ బాదర్ హరి. ఎం ఆర్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పెయింటింగ్ పోటీలలో నారాయణ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

ప్రజాభూమి, పులివెందుల

గత నెలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గ్రీన్ వరల్డ్ పెయింటింగ్ పోటీలలో పులివెందుల నారాయణ పాఠశాల విద్యార్థిని దేశ్న శ్రీ ప్రతిభ కనపరిచింది ఈ పెయింటింగ్ పోటీలలో జిల్లాలోని నారాయణ పాఠశాల విద్యార్థులతో పాటు అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో పులివెందు ల నారాయణ పాఠశాల విద్యార్థిని ఎ. దేశ్న శ్రీ మొదటి బహుమతి గెలుపొందింది ఈ విషయాన్ని తెలుసుకున్న ఎ. జి. యమ్. కిరణ్ కుమార్ రెడ్డి విద్యార్థినిని, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ హరిత , డ్రాయింగ్ ఉపాధ్యాయుడు రాజా ,అకడమిక్ డీన్స్ త్రివేణి ,భాస్కర్ ఉపాధ్యాయులను అభినందించా రు. విద్యార్థులను కేవలం చదువే కాకుండా పెయిం టింగ్,క్రాఫ్ట్, మ్యూజిక్, డాన్స్, స్పోర్ట్స్ లాంటి వాటిల్లో కూడా రాణించేలాగా తల్లిదండ్రులు ప్రోత్స హించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థినికి మెమెంటో,సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు

ప్రజాభూమి, పుట్లూరు.



సింగనమల నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం పుట్లూరు మండలంలోని చెర్లోపల్లి, మడ్డిపల్లి, నారాయణరెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్రానికి సంబంధించిన పదిమంది యువకులు సభ్యత్వం తీసుకోవడం జరిగింది. వారు వృత్తి రీత్యా చెర్లోపల్లి గ్రామంలోని సుంకులమ్మ గుడి గోపురం కట్టడానికి వచ్చారు. అలాగే సభ్యత్వం తీసుకోవడానికి చాలామంది ఉత్సాహం చూపిస్తున్నారు. మనం ధర్మాన్ని, దేశాన్ని కాపాడుకోవాలి అంటే భారతీయ జనతా పార్టీ సభ్యత్వం కచ్చితంగా తీసుకోవాలి. భారతీయ జనతా పార్టీకి భారతీయులంతా కులమత బేధం లేకుండా ఆదరించాలని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మైనార్టీలు నాలుగున్నర లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పుడు మన దేశంలో మైనార్టీలు కూడా ఆలోచన చేయాలి అక్కడ మైనార్టీలు సభ్యత్వం తీసుకున్నారంటే భారతీయ జనతా పార్టీ మైనార్టీలకు వ్యతిరేకం కాదు అని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్నది కావున భారతీయులందరూ అన్నదమ్ముల వలె కలిసి ఉండవలెను. దేశం అభివృద్ధి చెందాలి, మొదటి స్థానానికి పోవాలి అంటే నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి గా ఉంటే అది సాధ్యమవుతుంది. ఈ కార్యక్రమంలో నార్పల మండల అధ్యక్షుడు కమ్మరి కాశీ విశ్వనాథ్, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు రామ్మోహన్, మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొంత రామాంజనేయరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రెక్కింగ్ శిక్షణలో పాల్గొన్న ఎల్.ఆర్.జి. విద్యార్థులు

ప్రజాభూమి,హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని ఎల్.ఆర్. జి. విద్యాలయ విద్యార్థులు ట్రెక్కింగ్ శిక్షణలో పాల్గొన్నట్లు విద్యాలయ నిర్వాహకులు తెలిపారు. తిరుపతి కేంద్రంగా ఈ నెల 6 నుండి 13వ తేదీ వరకు నిర్వహించిన ట్రెక్కింగ్ శిక్షణలో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ఐదు డైరెక్టర్లకు సంబంధించిన 510 మంది ఎన్.సి.సి. విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కర్నూలు గ్రూపులో భాగమైన 6 ఆంధ్రా బెటాలియన్ తరపున పాల్గొన్న 10 విద్యార్థులలో స్థానిక కిరికిర ఎల్ ఆర్ జి విద్యాలయానికి చెందిన బి.ఎన్. నీరజ్,ఎం. భరత్ తేజ లతోపాటు థర్డ్ ఆఫీసర్ కె.ఎన్. హరికుమార్ పాల్గొన్నారు. 8 రోజులపాటు జరిగిన శిక్షణలో దాదాపు 150 కిలోమీటర్లు అటవీ ప్రాంతంలో యాత్రను కొనసాగించి లక్ష్యాన్ని పూర్తి చేశారు. ట్రెక్కింగ్ లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల కార్యదర్శి బాలసుందరం, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పరిపాలన అధికారి సంజీవరెడ్డి,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# రహదారి విస్తరణకు మళ్లీ అడుగులు-అడ్డంగా ఉన్న ఆక్రమణల తొలగింపు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పట్టణంలోని రైల్వే రోడ్ విస్తరణకు మళ్లీ అడుగులు పడ్డాయి. రోడ్డుకు అడ్డంగా ఉన్న భవనాల తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ కూడలి నుంచి గతంలో ఇచ్చిన మార్కింగ్ ఆధారంగా మున్సిపల్ అధికారులు భవనాలు, దుకాణాలను మూడు రోజులుగా తొలగిస్తున్నారు. కొంత మంది తమ దుకాణాలను సొంతంగా తొలగిస్తుండగా.. మిగిలిన వాటిని మున్సిపల్ అధికారలు దగ్గరుండి జెసిబిలను ఏర్పాటు చేసి తొలగిస్తున్నారు. ప్రధాన రహదారుల్లో ఒకటైన రైల్వేరోడ్ నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. దీన్ని విస్తరించాలని గత వైకాపా ప్రభుత్వంలోనే పనులు ప్రారంభించారు. నంది కూడలి నుంచి గరిడి గణేశ్ విగ్రహం ఏర్పాటు వరకు దాదాపు 85 శాతం భవనాలు తొలగించడంతో పాటు మురుగు కాలువను సైతం నిర్మించారు. రహదారి విస్తరించాలంటే ప్రైవేట్ భవనాలు తొలగించాల్సి ఉన్నందున వారికి బాండ్ల రూపంలో సాయం అందించటంలో కొంత జాప్యం చోటు చేసుకుంది. ఈ సమయంలోనే ముగ్గురు కమిషనర్లు మారడంతో రహదారి విస్తరణ పనుల్లో మరింత జాప్యం జరిగింది. టిడిపి అధికారంలోకి వచ్చిన అనంతరం దీనిపై స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే నూతన క మిషనర్ సంగం శ్రీనివాసులు సంబంధిత భవనాల యజమానులతో సంప్రదింపులు జరిపి తొలగింపు పనులు చేపట్టారు. రహదారి నిర్మాణం జరిగితే దీర్ఘకాలంగా పట్టణ వాసులు పడుతున్న ఇబ్బందులు తొలగి రాకపోకలకు సౌలభ్యంగా ఉంటుందని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ప్రారంభమైన సోపాన్, రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంప్.

## క్యాడెట్లకు భోజన సదుపాయం కల్పించిన లేపాక్షి ఆలయ చైర్మన్.

ప్రజా భూమి, లేపాక్షి:

మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఉదయం రాష్ట్రస్థాయి తృతీయ సోపాన్ రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంప్ ప్రారంభమైంది. వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు 180 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లు ఈ క్యాంపులో పాల్గొన్నారు. హిందూపురం నియోజకవర్గ పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంప్ నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు నిర్వహించే క్యాంపు కార్యక్రమాలను క్యాంపు కోఆర్డినేటర్ నీరు గంటి గిరిధర్ క్యాడెట్లకు వివరించారు. ఐదు రోజులపాటు నిర్వహించే వివిధ కార్యక్రమాలను క్రమశిక్షణతో ,అకుంఠిత దీక్షతో పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్యాడెట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లు పాల్గొన్నారు. ఈ క్యాంపు లో పాల్గొన్న వారికి రమామణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపు లో పాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.






# ముమ్మాటికి ఇది రాజ్య హింసే..

- -చంద్రబాబు ప్రభుత్వంలో పరాకాష్టకు చేరిన అణచివేత
- - సాక్షి ఎడిటర్ వద్దెళ్ళ మురళిపై కేసు.. ఫోర్త్ ఎస్టేట్ పై దాడే..
- - సాక్షి మీడియా నిలుపుదల ట్రాయ్ ఆదేశాలకు విరుద్ధం
- - వైయస్సార్సీపి ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, వైయస్సార్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ.రమణ



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

"సాక్షి పత్రిక ఎడిటర్ వద్దెళ్ళ మురళిపై కేసు పెట్టడం ముమ్మాటికి రాజ్య హింసే.." అని అనంతపురం జిల్లా వైయస్సార్సీపి ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి, వైయస్సార్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ.రమణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. "కేంద్రంలో ఎన్డీఏ, రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వాలను అభ్యుదయవాదులు, రచయితలు, మేధావులు, మానవ హక్కుల నాయకులే కాకుండా సామాన్య ప్రజలు, రాజకీయ పక్షాలు, చివరికి ప్రజాస్వామ్యానికి మూలస్తం భమైన మీడియా (ఫోర్త్ ఎస్టేట్) సైతం ప్రశ్నించకూడదు.. నిజాలు వెలుగులోకి రాకూడదు.. అలా ప్రశ్నించిన వారిపై, దాడులు, హత్యలు, హత్యాయత్నాలు, ఆస్తుల విధ్వంసాలు, రాసే వారిని చంపడానికి, అక్రమ కేసులు పెట్టి భయపెట్టడానికి, వ్యవస్థలనన్నింటిని తమ చెప్పు చేతల్లో పెట్టుకుని ముందుకు పోతున్న సందర్భం" అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మీడియాపై దాడి చేయడం ద్వారా తన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల నుంచి తప్పించుకోవచ్చన్న తప్పుడు ఆలోచనతోనే వద్దెళ్ళ మురళిపై క్రిమినల్ కేసు పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రాసినప్పుడు ఖండించవచ్చు.. లేకుంటే పరువు నష్టం దావా వేయవచ్చు.. అంతేగాని, విలేకరులపై ఎటువంటి క్రిమినల్ కేసులు పెట్టడానికి వీలు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసినా.. బరితెగించి కేసులు పెట్టడం, కోర్టుధిక్కారమేనని పేర్కొన్నారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ ను మీడియా19(1)ఏ. ప్రకారం భావ ప్రకటన స్వాతంత్రాన్ని నిలుపుదల చేయడానికి వీలులేదని ట్రాయ్ చెప్పినా, చంద్రబాబు ప్రభుత్వం కేబుల్ యజమానులు, బ్రాడ్కాస్టింగ్ ఆపరేటర్ల పైన ఒత్తిడి తీసుకొచ్చి సాక్షి పత్రిక, సాక్షి టీవీల ప్రసారాలను అడ్డుకోవడం వాక్ స్వాతంత్ర్యా నికి, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించినట్లేనని, ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమేనని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ విషయంలో న్యాయస్థానాలు నేరుగా జోక్యం చేసుకోవాలని, లేకుంటే ఈ రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు తీవ్రమై అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉన్నదని వారు ఆందోళన వ్యక్తం చేస్తూ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగాల కల్పతరువు 'అగ్నిపథ్'

## - అగ్నిపథ్ స్కీమ్ పై అనంతలో అవగాహన కార్యక్రమం నిర్వహణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



ప్రతిష్టాత్మకమైన అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్ని వీర్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ద్వారా దేశానికి సేవ చేయడానికి, కెరీర్ని నిర్మించడానికి, నాయకత్వం, క్రమశిక్షణతో పాటు జాతీయ సేవలో అమూల్యమైన అనుభవాన్ని పొందడం ద్వారా నాలుగు సంవత్సరాల పాటు భారత వైమానిక దళంలో సేవలందించే కార్యక్రమానికి శుక్రవారం అనంతపురం నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్. డిగ్రీ కళాశాల, ఎస్.వి. డిగ్రీ కళాశాలలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారత వైమానిక దళ అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల కల్పతరువు అగ్నిపథ్ ద్వారా సైనిక జీవితాన్ని సాధించవచ్చుని,అగ్నిపథ్ పథకం యువతకు దేశ సేవ చేయడం ద్వారా సమాజంలో గౌరవాన్నీ, ఉత్తమమైన జీవితాన్ని అందించడానికి గొప్ప అవకాశం అని స్పష్టం చేశారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం నాలుగేళ్ల పాటు దేశ సేవ చేయడం ద్వారా యువతకు అత్యున్నత శిక్షణ, అనుభవం కలిగించడం. ఈ అనుభవం వారిని సరిగా తీర్చిదిద్దుతుంది. అగ్నివీర్ వాయు ఉద్యోగాలు యువతకు సైనిక జీవితాన్ని అనుభవించడంలో ముఖ్యమైన ప్రేరణ అని అధికారికులు వివరించారు.అగ్నివీర్ వాయు ఉద్యోగాల కొరకు 17.5 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల వయసు ఉండాలి, ఇంటర్ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఈ అవగాహన కార్యక్రమంలో వైమానిక దళ అధికారికులు సందీప్, సురేంద్ర సింగ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పివి ప్రతాప్, ఎస్.ఎస్.బి.ఎన్. మరియు ఎస్.వి. డిగ్రీ కళాశాలల యాజమాన్యం, విద్యార్థులు, నైపుణ్య అభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో సర్కార్ సదువులు.. శిథిలా వ్యవస్థలో బడులు

ప్రజాభూమి,మడకశిర:



రొళ్ల మండలం లక్కప్ప పల్లి పాఠశాల ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయం గుప్పెట్లో సర్కార్ సదువులు సాగుతున్నాయి.ప్రమాదకరంలో ఉన్న ఆ భవనంలో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు చదువుకుంటున్నరు. పాఠశాల లోపలి భాగంలో పైకప్పు అంచులూడి ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందోనని విద్యార్థులు అటు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఉపాధ్యాయులు ముందస్తు చర్యలలో భాగంగా విద్యార్థులకు చెట్ల కింద పాఠాలు బోధిస్తున్నారు. ఇలా విద్యార్థులంతా ఒకే చోట ఉండి విద్యా బోధన నేర్చుకోవడంలో అర్థం కావడం లేదని కొందరు చదువు నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.ఈ పాఠశాలలో మొత్తం 42 మంది విద్యార్థులు ఉండగా,లక్కప్పపల్లి గ్రామం నుంచి 8 మంది, కే. బ్యాడే గేర గ్రామం నుండి 34 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారు. కే. బ్యాడే గేర నుంచి లక్కప్పపల్లి గ్రామానికి 1 కిలోమీటర్ దూరంలో విద్యార్థులు వస్తున్నారని. స్థానికంగా ఉన్న బ్యాడేగెర గ్రామానికి చెందిన 34 మంది విద్యార్థులను కే. బ్యాడే గేరలో పాఠశాల బాగుందని స్థానికంగా విద్యాభ్యాసం జరిగేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధాన ఉపాధ్యాయురాలును కోరగా ఆపాఠశాల ప్రధానోపాధ్యారాలు శిరీష శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ దృష్టికి తీసుకురాగా మండల విద్యాధికారి శ్రీధర్ పాఠశాలను పరిశీలించి ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



# సర్ సీవీ రామన్ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట జేసీ ప్రభాకర్ రెడ్డి ధర్నా



ప్రజాభూమి,తాడిపత్రి :

స్థానిక అనంతపురం రోడ్ లోని సర్ సీవీ రామన్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కళాశాల ఎదుట శుక్రవారం మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, పూర్వపు విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్ సీవీ రామన్ విద్యా సంస్థలలో చాలా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సీవీ రామన్ విద్యా సంస్థలలో చదివిన పూర్వపు విద్యార్థులతో అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు, సర్టిఫికెట్లు ఇవ్వక పోడంతో, విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని, యాజ మాన్యం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న సీవీ రామన్ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సర్ సీవీ రామన్ కళాశాలలో ఒక విద్యార్థికి బదులు మరో విద్యార్థి పరీక్షలు వ్రాస్తున్నారని, 70 లక్షల రూపాయల ఫీజు రీఎంబర్స్ మెంట్ అన్యక్రాంతమైందని ఆరోపించారు. నేషనల్ అసెస్మెంట్ %\% అక్రెడిటేషన్ కౌన్సిల్ టీం అధికారులు జగతి రాజ్, కృష్ణ మురారి పాండే, రత్నవేలు ఆర్ముగంలకు మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వ్రాత పూర్వకంగా పిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు అన్ని అంశాలపై విచారణ చేపడతామని వ్రాత పూర్వకంగా హామి ఇవ్వడంతో జేసీ ప్రభాకర్ రెడ్డి విద్యార్థులతో ఆందోళన విరమించారు. డీఎస్పీ రామకృష్ణుడు ఆదేశాల మేరకు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.



# లేపాక్షి పి హెచ్ సి లో గర్భవతులకు వైద్య పరీక్షలు

## ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ.



ప్రజాభూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 65 మంది గర్భవతులకు పి హెచ్ సి వైద్యాధికారి వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట చిరంజీవి గర్భవతులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. గర్భవతులు మానసిక శారీరక ఒత్తిళ్లకు గురికాకూడదన్నారు. నెలసరి పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రిలోని క్రమం తప్పక చేయించుకోవాలన్నారు. అవసరమైన వ్యాక్సిన్లను కూడా వేయించుకోవాలని సూచించారు. అనంతరం లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ రమానందన్ మాతృమూర్తి రమామణి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం ,వైద్య ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా విధానాన్ని (ప)మార్చి.. మద్య విధానమా !

## విశ్వవిద్యాలయంలో మద్యం టెండర్లా? విద్యాంధ్రప్రదేశ్ నుంచి మద్యాంధ్రప్రదేశ్ గా మారుతుందా?

## కూటమి సర్కార్ పై వైయస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్ ధ్వజం

ప్రజాభూమి, అనంతపురము



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా విధానం బలహీనమై పోతుందని, సర్కారు బడుల్లో బలమైన విద్య కనుమరుగై పోయి బలహీనమైనటువంటి విద్యా పద్ధతులు రాష్ట్రంలో ప్రతిబింబిస్తున్నాయని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ మేరకు చంద్రబాబు సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధించారు. విశ్వవిద్యాలయంలో మద్యం లాటరీలు, గవర్నమెంట్ స్కూళ్లలో నాణ్యమైన విద్య లేకపోవడం, ఐబీ సిలబస్ తీసివేయాలని కుట్ర, కార్పొరేట్ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా నీట్ ఐఐటి విద్యార్థులను నారాయణ లాంటి కార్పొరేట్ కళాశాలలకు అనుసంధానిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయం చేయడం ఇందుకు ఉదాహరణ ధ్వజమెత్తారు. గతంలో అంతర్జాతీయ స్థాయిలో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబడేదని, కేరళను సైతం విద్యాభివృద్ధిలో వెనక్కు నెట్టినటువంటి విద్యా పద్ధతులు నుంచి రాష్ట్రంలో ఎటువైపు చూసినా మద్యం గురించి మాట్లాడడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతగానో ఎదురు చూస్తున్న పథకం అమ్మ ఒడి అని, దానికి నిధులు విడుదల చేయకుండా, ఆ ఊసే లేకుండా నాన్న గొంతు తడి (మద్యపానం) పథకాన్ని ప్రారంభించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమ్మ ఒడి ఎప్పుడు విడుదల చేస్తారో తెలియజేయాలని కూటమి ప్రభుత్వాన్ని చంద్రశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677